తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక
23వ నవ్వుల వసంతం

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాసపత్రిక నవంబర్-2025 ₹25



## థంబ్‌నెయిల్
ప్రత్యేక సంచిక

హాస్యం
సరస్వతీ స్వరూపం!




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

నవంబర్-2025 | 23వ సంవత్సరం 257 వ సంచిక

ముఖచిత్రం: గీతసైనీ



Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**


*Full Pillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*

Dr. K.Ramakrishna, Jaydev, Sarasi, Kandlakunta SarathChandra Vadlamannati Gangadhar, Krishna GopalKrishna, Gandhi, Nagisetty, Venkat, Bomman, Dayakar, Sangram,

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga, **Risingsun News Agency**
Shop# 5-4-25/b-8, Farman wadi, Abids,
Agarwala Sweets lane, Hyderabad -500001.
Mobile# 9666680857, 6301072906.

*Publisher& Editor- Ramu.P*

| సంవత్సర చందా- రూ.300/- | 2 సంవత్సరాల చందా- రూ.600/- |
|---|---|

(పోస్టల్ చార్జీలు ఉచితం)

**జీవిత చందా- రూ.5000/-లు**


Gpay *or* Ppay # **9849630637**

*Well Wishers:*

Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Akshagna Vidya Venkat
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*

K.V.V.Satyanarayana
Akshagna Publications
*Cartonist* JSR
K.Sundaresayya & Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala
Dr.Rama Kumar
Jaydass




*Smile In Every Page... Satisfaction in Every Smile*

## థంబ్ నెయిల్ కథల పోటీలో బహుమతి పొందిన కథలు


| | | |
|---|---|---|
| హీరో పడగ్గదిలో ముఖ్యమంత్రి కూతురు!... పట్టపగలే రాసక్రీడలు! | -సింహప్రసాద్ | -18 |
| ఒక్క ఆకు చాలు | -యస్. నాగేందర్ నాథ్ రావు | -20 |
| ఆ తంబ్ నెయిల్స్ తగలెయ్యా.... | -గంగాధర్ వడ్లమన్నాటి | -22 |
| ఇలా చేస్తే అలా! అలా చేస్తే ఇలా!! | -పి వి రామశర్మ | -24 |
| తిండి కలిగితే కండ కలదోయ్ | -ఆదోని బాషా | -26 |
| ఈ ఐస్‌తో కిక్కే కిక్కు! | -దేశరాజు | -28 |
| అపార్థ శారదీయం అను బొటనవేలు భాగోతం! | -డాక్టర్ ఎమ్ సుగుణ రావు | -30 |
| ఇది తిన్నారంటే షుగర్ క్షణాల్లో మటుమాయం | -మచ్చ విజేందర్ | -32 |
| ఈ చీర కట్టుతో ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే | -ఉయ్యూరు అనసూయ | -34 |
| కాలు తాకితే కనకవర్షం! | -తెలికిచెర్ల విజయలక్ష్మి | -36 |




థంబ్ నెయిల్ తమాషాలు

రచన

కండ్లకుంట శరత్ చంద్ర

### హాస్యం- సరస్వతీ స్వరూపం

'కళారత్న, హాస్యబ్రహ్మ' శంకర నారాయణ

10

### సీరియల్స్




కొంగుచాటు కృష్ణుడు
-యండమూరి వీరేంద్రనాథ్,
యర్రంశెట్టి శాయి -12

సినిమా తీద్దామా?
గొలుసు సీరియల్ -40



| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| ఇండియన్ ఇంక్ | -జి.ఎస్.నాగనాథ్ | -16 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -37 |
| స్మైల్‌స్టార్స్ | -రామ్‌ప్రసాద్ | -44 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -46 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |


### కార్టూన్ శీర్షికలు




| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -14 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -15 |
| పంచ్ ఫ్రేమ్ | -కృష్ణ | -38 |
| రిటైర్డ్‌లైఫ్ | -బొమ్మన్ | -43 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -48 |


### ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- గాంధి
- హరి
- గోపాలకృష్ణ
- శ్రీ
- ఓంకార్
- నాగిశెట్టి
- జీవీఎస్
- కృష్ణ
- టి.ఆర్.బాబు
- వినోద్
- శేషిరెడ్డి
- శర్మ
- పి.పి.నాయుడు
- దొరశ్రీ
- బొమ్మన్
- చక్రవర్తి
- ప్రసిద్ధ
- సురేష్
- శ్రీధర్
- జెఎన్నెమ్
- వడ్డేపల్లి వెంకటేష్
- సునీల్
- రామ్‌శేషు
- గిరి
- వినోద్
- దాన
- మోహన్‌కుమార్
- అప్పాజీకృష్ణ
- డేవిడ్
- టి.భాస్కర్
- సిరి
- వందన శ్రీనివాస్
- నూతి
- శేఖర్
- శేఖర్‌బాబు
- రాగతిరమ
- వర్చస్వీ
- సాయిరామ్

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

థంబ్ నెయిల్ తమాషాలు

**ఈ వీడియో మీరు చివరివరకు చూడకపోతే ఆ తర్వాత పశ్చాత్తాప పడతారు!**

# హాయ్‌...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు... సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**చ**దువు–సంస్కారం... అందరూ విన్న... అందరికీ తెలిసిన మాట! అయితే ఈ రోజుల్లో చదువుతో పాటు సంస్కారాన్ని అలవర్చుకుంటున్నామా? అనేది సందేహం! ముఖ్యంగా 'ఈ' రెండింటి మధ్యలో మహమ్మారిలా చేరిన డబ్బు వలన సంస్కారం మసకబారటం మనం గమనించవచ్చు. ఇప్పుడు 'పెద్ద'చదువులు చదువుకున్న మనుషుల మాటలు, ప్రవర్తన ఎలా ఉంటున్నాయో దీనికి నిదర్శనం! పదేళ్ళక్రితం లేని ఈ 'జాడ్యం' ఇప్పుడు ఎలా ఇలా మనుషుల మనసుల్లోకి చొచ్చుకొచ్చింది? చదువు, ఉద్యోగం కోసమే అనే 'ధోరణి' రూపుదిద్దుకున్నాక...సంపాదన అవసరానికి మించి ఏర్పాడ్డాకనే జీవన విధానం ఇలా మారిపోయింది... రాబోయే తరానికి కూడా ఇదే మనస్తత్వాన్ని అలవరుస్తున్నాం! ఉదాహరణకి...ఈ మధ్య ఒక టీవీ షోలో ఒక పిల్లవాడు అమితాబ్‌బచ్చన్‌తో ప్రవర్తించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఓవర్ కాన్ఫిడెన్స్ నిజంగా 'బుద్ధి' వలనే వచ్చిందా?...'కాదు!' అన్నది ఎంత నిజమో!... తల్లితండ్రుల పెంపకం వలనే ఆ మనస్తత్వం ఏర్పడింది అనేది కూడా అంతే నిజం!! చిన్నప్పట్నుంచి మనం పెంచి పోషించిన విధానానికి ఫలితం ఈ సంస్కారం! 'నన్ను మా అమ్మా నాన్నలే ఏమి అనరు. నువ్వెంత?' అనే అహం భావానికి ప్రతిరూపాలు 'ఈ తరం' మనస్తత్వాలు! 'స్వేచ్ఛ' కోరుకునే ఆలోచనలతో ఏర్పడ్డ ఈ ధోరణి  వలన ఆనందాల అర్థాలు కూడా మారి పోతున్నాయి. వారు చేయదల్చుకున్నది... చేసేవి మాత్రమే 'ఆనందానికి' ప్రతీకలుగా నిశ్చయించుకుంటున్నారు. ఇది 'కాదు' అని చెప్పినా వినే స్థితిలో వాళ్ళ 'సంస్కారం' సహరించటం లేదు.

**ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో ప్రముఖ రచయిత, నటులు డా॥ తనికెళ్ళ భరణిగారు ఒక మాటన్నారు– 'పిల్లలకు ఆనందం నేర్పించండి! విజయం కాదు!' అని.** వివరాలు (https://www.youtube.com/watch?v=br8NPws0ZXc) యూట్యూబ్‌లో ఉంది... చూడండి! మనం ఎలా ఉండాలో... ఎలా బ్రతకాలో... జీవితమంటే ఎంత విలువైనదో... చాలా చక్కగా వివరించారు.

ఈ 'ఎడిటోరియల్'కి స్ఫూర్తి భరణిగారి ఇంటర్వ్యూ!

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని

కోరుకుంటూ...





# రీ సౌండ్!




✦ **పి.వి. పద్మావతి మధు నివ్రితి, సికింద్రాబాద్**

**'న**వ్వుతూ బ్రతకాలి'... 'నవ్వు నవ్వించు' హాస్యానందం. అబ్బాయి పెళ్లి (జయదేవ్), నవ్వు కొమ్మచ్చి (సరసి), నవ్వే మందు (ప్రసిద్ధ), పంచ్ ఫ్రేమ్ (కృష్ణ), రిటైర్మెంట్ లైఫ్ (బొమ్మన్), నెల నెల నవ్వుల వెన్నెల, ప్రోత్సహక బహుమతి పొందిన కార్టూన్లు ... హాస్య-సప్త-స్వరాలు ... 7 నవ్వుల స్వరాలు ... నవ్వుల 'స, రి, గ, మ, ప, ద, ని' సలు. బ్రతుకే ఒక పండుగలా ఆరోగ్యంగా మారుస్తుంది.

✦ **జి.వి.పద్మలత, బెంగళూరు**

**అ**క్టోబర్ నెలలో ప్రచురించిన 'హాయ్ సానందంగా' నేటి జీవన విధానానికి అద్దం పట్టింది. కాలం మారటం ప్రకృతి.... కానీ పద్ధతులు, విధానాలు మార్చుకోవటాన్ని ఏమనాలి? వికృతి అనేద్దామా? ప్రస్తుత పరిస్థితులు గమనిస్తుంటే మరో పదేళ్ళలో ఇదే మన జీవన విధానం అయిపోతుంది. ఎడిటర్గారు చెప్పినట్లు చెప్పేవాళ్ళు కరువైపోయి ఈ పరిస్థితులు దాపురించాయి అన్నది మాత్రం నిజం!

✦ **ఆర్.శ్రీకాంత్, నెల్లూరు**

**హా**స్య పత్రికల్లో చక్రవర్తి మన హాస్యానందం. అక్టోబర్ నెలలో ప్రచురించిన 'సైలెంట్ స్మైల్' కార్టూన్లు చాలా బావున్నాయి. ఈ పోటీ నిర్వహించిన నిర్వహకులకు అభినందనలు. ఈ సంచికలోనే ప్రచురించిన 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో-హాస్య బ్రహ్మ శంకర నారాయణ'... ఆయనకు దక్కాల్సిన గౌరవం ఇది. కార్టూను పోటీలకు పుట్టినిల్లు హాస్యానందం. మీ కృషికి అభినందనలు.

✦ **టి. వసంతకుమారి, చెన్నై**

**అ**క్టోబర్ పత్రికలో ప్రచురించిన కథలు, కార్టూన్లు, శీర్షికలు అన్నీ బావున్నాయి. ముఖ్యంగా కార్టూన్ శీర్షికలు నిర్వహించటంలో హాస్యానందానికి సాటి లేదు. ఎలాంటి 'అభ్యంతకరమైన' కంటెంట్ లేని హాస్యానందం అంటే అందుకే మాకు ఇష్టం. మీ ఎడిటోరియల్ జీవితం పట్ల మీ అవగాహన స్పష్టమవుతుంది. ప్రతినెలా కార్టూనిస్టులకు ఇస్తున్న ప్రోత్సాహక బహుమతులు మరే తెలుగు పత్రిక చేయలేని పని!


**గుర్రపు జాహ్నవి, దిలీప్ ల కుమారుడు చి॥ జైదీప్ మొదటి పుట్టినరోజు 6-12-25 సందర్భంగా తాతగారు- ప్రముఖ కార్టూనిస్టు శ్రీబట్టేపాటి జైదాస్ నిర్వహిస్తోన్న కార్టూన్ల పోటీ**




అల్లరి గొడవలతో రూపొందే కార్టూన్లే ఈ పోటీకి అంశం!

| | |
|---|---|
| మొదటి బహుమతి- | రూ. 2000 |
| రెండవ బహుమతి- | రూ. 1500 |
| మూడవ బహుమతి- | రూ. 1000 |
| ప్రత్యేక బహుమతులు-(5) | రూ. 500చొ॥ |

కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : **నవంబర్,20,2025**

ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను- srijd29@gmail.com

డిశంబర్,2025- హాస్యానందం సంచికలో బహుమతి పొందిన కార్టూన్లు ప్రచురించబడతాయి.




ఫ్లింట్ సైలెంట్ తమాషాలు — ఆ నాయకుడు కన్నీళ్లు పెట్టుకున్నది ఎందుకో తెలిస్తే షాక్!




## ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం (14,నవంబర్) సందర్భంగా

హాస్యానందం సౌజన్యంతో

# రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్ క్లబ్, గుంటూరు వారు నిర్వహిస్తున్న

# కార్టూన్ల పోటీ

## అంశం: నవ్వుతూ తగ్గుదాం!



**రూ.500/-లు చొప్పున 10 కార్టూన్‌లకు బహుమతులు & ప్రశంసాపత్రం**

*నిబంధనలు:*

- ✦ షుగర్ వ్యాధి రావడానికి కారణాల్లో ముఖ్యమైనది 'స్థూలకాయం(*Obesity*). బరువు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో, సూచనలతో కార్టూన్లు పంపించండి.
- ✦ పేషేంట్లను కించపరిచేటట్లు, భయపెట్టేటట్లు కార్టూన్లు ఉండకూడదు.
- ✦ ఆరోగ్యంగా ఉండేందుకు అవగాహన పరిచేటట్లు కార్టూన్లు ఉండాలి.
- ✦ బహుమతి పొందిన కార్టూన్లు జనవరి,2026 హాస్యానందంలో ప్రకటిస్తాం.
- ✦ మీ కార్టూన్లు 'ఈ-మెయిల్‌కు పంపండి....

**hasyanandampoteelu@gmail.com**



*With best compliments from*

Dr.V.V.Rama Kumar,
**S.V.R. Diabetes Care & Research Centre**
Kothapeta, Guntur-522 001

**కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ- డిశంబర్-10,2025**

ఈ ఒక్క కూరగాయ తింటే చాలు, వంద కూరగాయలతో సమానం!

థంబ్ నెయిల్ తమాషాలు


## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు


మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
**ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి
కొన్ని మంచి కార్టూన్లకు **ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**

**4500 రూపాయల బహుమతులు**



'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.











**శ్రీమతి నమ్మి మధుబాల**
**(బాపు రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)**
కార్టూన్ కళ పై ఆరాధనతో... ఈ మూడు ప్రోత్సాహక బహుమతిగా **1000 రూపాయలు ఇస్తున్నారు.**


మొదటి బహుమతి- **రూ.500/-లు**
రెండవ బహుమతి- **రూ.300/-లు**
మూడవ బహుమతి- **రూ.200/-లు**




**అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు**
**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు**
**చొప్పున ఈ రెండు కార్టూన్లకు**
**1000 రూపాయలు**
బహుమతి ఇస్తున్నారు.

AKSHAGNA
PUBLICATIONS







**శ్రీ కుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




**ప్రతి నెలా బహుమతులే!**

ప్రతి నెలా హాస్యానందంకు
వచ్చే కార్టూన్లలోంచి
**8 మంచి కార్టూన్లకు బహుమతులు**
ఇస్తున్నారు కార్టూన్ ఇష్టులు!

# హాస్యం సరస్వతీ స్వరూపం

**'కళారత్న, హాస్యబ్రహ్మ' శంకర నారాయణ**

**"సంగీతమపి సాహిత్యం సరస్వత్యాస్తన ద్వయం
ఏకమాపాత మధురం అన్యదాలోచనామృతం"... అని ప్రసిద్ధమైన శ్లోకం ఉంది. దీని ప్రకారం సంగీతం ఆపాత మధురం, సాహిత్యం ఆలోచనామృతం అని తేటతెల్లమవుతుంది. ఆపాతమధురం అంటే వెంటనే ఆనందింపజేసేది. ఆలోచనామృతం అంటే ఆలోచించాక ఆనందింపజేసేది. లోతుగా ఆలోచిస్తే హాస్యం కూడా చిత్రంగా ఈ రెండు రకాలుగానూ కనిపిస్తుంది. ఒక రకమైన హాస్యం వెంటనే ఆనందింపజేస్తే ఇంకో రకమైన హాస్యం ఆలోచించాక ఆనందింపజేస్తుంది.**



మనుషులకు, జంతువులకు తేడాలు చెప్పేటప్పుడు నవ్వు ప్రజలకు ఒక వరం అని చెప్పక తప్పదు. హాస్యం మంచిదే కానీ అపహాస్యం మంచిది కాదు అంటూ ఉండడం మనం వింటుంటాం. అపహాస్యం కూడా హాస్యంలో భాగమే కానీ భోగం కాదు. అన్ని రంగాలూ కలుషితమైనట్టే హాస్యం కూడా కలుషితమై పోయింది. విలువలు దిగజారిపోయాయి.

హాస్యం ఎలా పుడుతుంది?...

వికారపు చేష్టల వల్ల హాస్యం పుడుతుందని మన పెద్దలు మనందరం పుట్టకముందు ఎప్పుడో సొల్లారు. ఇది ఒట్టి సొల్లు. ఇది ఒక మానసిక వికారం. అందమైన వాళ్ళు నవ్వించ లేరా? అందమైన చేష్టలు నవ్వించలేవా? నవ్వించలేవు, నవ్వించలేరు అంటే అటువంటి వాళ్లు తమ ముఖారవిందాల్ని అద్దంలో చూసుకుని నవ్వాలో, వద్దో తేల్చుకోవాల్సిందే.

నవ్వలేని ఆ అందగాళ్ళను చూసి ఒకసారి అందరం నవ్వుకోవాల్సిందే. కోతిని చూసినా, కోతి చేష్టల్ని చూసినా పగలబడి నవ్వుతారు. అంటే కోతి అందంగా లేకుండా వికారంగా ఉంది అనా?... కానే కాదు!

నిజానికి నీ జాతి లక్షణంబును, కోతి లక్షణంబును అన్న మాటలు కూడా అభ్యంతర కరమైనవే. కోతి అందమైనది. 'నరః వా' అన్నారు. నరుడా అనిపించేది వానరం. వానర జాతి శ్రేష్టుడైన ఆంజనేయుడు సుందరుడు. 'హనుమాన్ సుందరః' అన్నారు. రామాయణంలోని సుందరకాండను ఇష్టపడని వాళ్ళు ఎవ్వరు?

అంతెందుకు? 'బ్రహ్మచారీ శత మర్కటః' అన్నారు. అంటే బ్రహ్మచారిలో వంద కోతులు ఉంటాయట! అదే నిజమైతే ఈ వికారమైన వాణ్ని ఏ సుందరాంగి పెళ్లి చేసుకుంటుంది? వరించి జీవితాంతం ఎలా భరిస్తుంది? మరి పెళ్లిళ్లయి ప్రపంచంలో సృష్టి దిన దిన ప్రవర్ధమానమవుతున్నదా? లేదా? వందకోతులున్న బ్రహ్మచారి వరుడయి విష్ణు రూపుడై పెళ్లి పీటలెక్క గానే అతనిలోని వంద కోతులు ఎలా మాయమవుతాయి? ఇంతకన్నా మించిన ఇంద్రజాలం ఏమయినా ఉందా?

మనిషికి మూలం కోతి అన్న డార్విన్ సిద్ధాంతం ఇంత భయంకరమైన స్పీడులో పనిచేస్తున్నదా?

పెళ్లి అనేది 'ఆశా'మా'షీ' విషయం కావచ్చు కానీ ఆషామాషీ విషయం కాదే!... అన్ని దానాల్లోకి అన్న దానం గొప్పదానం అంటారు కానీ కన్యాదానం మిన్న. ఇది కచ్చితం.

దీనికి పరుగు ఉండవచ్చు గానీ తిరుగు ఉండదు. అన్న దానం స్వీకరించిన మనిషికి ఒక్క పూట మాత్రమే నింపుతుంది.... మళ్ళీ

ఫంచ్ సెటైర్ తమాషాలు
ఈరోజు మిత్రో అంటూ రాత్రి 8కి మోదీ చెప్పే షాకింగ్ నిర్ణయం... దేశం మొత్తం కలకలం!

కావాలంటే రెన్యూవల్ చేసుకోవాల్సిందే.


కానీ కన్యాదానం అలా కాదు. స్వీకరించిన వాడికి జీవితాంతం రోజుకు మూడు పూటలా కడుపునింపుతుంది. మధ్యలో రెన్యూవల్ చేసుకోవాల్సిన అవసరమే లేదు. దాత తాత, ముత్తాత కూడా కావచ్చు.

తెలుగు వాడంటే తెలుగు వాడే...

ఇలాంటి దొర యావత్ ప్రపంచంలో ఇంకొకడు దొరకడు. తెలుగు వాడి మొహం మీద నవ్వు కనపడదు గాక కనపడదు. చదువుకున్న వాళ్ళకయినా కనిపిస్తుందా? అంటే అబ్బే అదీ గగనమే. నవ్వించేవాళ్ళు లేరా?

అమ్మ బాబోయ్ ఎందుకు లేరు?... అమ్మ మీద ఒట్టు! తెలుగులో హాస్య రచయితలైన చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు, ముని మాణిక్యం నరసింహారావు, పానుగంటి లక్ష్మీ నరసింహారావులాంటి వాళ్ళు నరసింహ నాము లేగా! సింహాలు కనిపించినా, వినిపించినా చచ్చేంత భయం వచ్చి చస్తుంది గాని నవ్వెలా వస్తుంది?

తెలుగు వాడు నీ 'రస'పిపాసి. నవరసాల్లో ఏ రసమూ ఎప్పుడో గానీ రాదు గానీ వాటిని మించిన నీరసం మాత్రం ఎప్పుడూ వస్తుంది. హాస్య రసం చెవుల్లో పడ్డా, కళ్ళలో పడ్డా నవ్వడు. చప్పట్లు కొట్టడు. అయితే చప్పట్లు కొట్టండి అని ఎవరయినా వేదిక మీద నుంచి




ప్రార్థిస్తే మాత్రం కొడతాడు...


సినిమాల సంగతేచూద్దాం ఒకరు ఇంకొకరిని తిడుతుంటేనో, కొడుతుంటేనో... ప్రేక్షకుడు ఈలలు వేస్తాడు. చప్పట్లు కొడతాడు. అదే హాస్యం అనుకుంటాడు. తిట్లు తిన్న వాడి మీద, దెబ్బలు తిన్నవాడి మీద అస్సలు సానుభూతి చూపించడు. దీనిని కాదన్న మాదన్న ఇది శాడిజం అని విమర్శిస్తే ఒంటి కాలి మీద లేస్తాడు.

తెలుగు హాస్య ప్రియులు బూతుకు, హాస్యానికి పెద్ద తేడా చూపించరు. ఇదేంటయ్యా మగడా? అంటే... 'బూతాడక దొరకు నవ్వు పుట్టదు ధరలో' అన్న కవి చౌడప్ప పద్యాన్ని కోటు వేసుకొని మరీ కోట్ చేస్తాడు.

ఇక దివ్యాంగుల అంధత్వం, బధిరత్వం లాంటి అంగవైకల్యాన్ని వేలెత్తి చూపేది దాని పేరుతో వ్యక్తిని పిలిచేది ఏ రకమైన హాస్యం? ఏ నరకానికి మార్గం?... ఇది అమానుష హాస్యం. అలాగే కులం పేరునో మతం పేరునో ప్రస్తావించి ఎదుటివారిని బాధ పెట్టడం కొన్నిసార్లు చట్టవ్యతిరేకం, శిక్షార్హమైన నేరం కూడా.

"నవ్వవు జంతువుల్ నరుడు నవ్వును"అని మహాకవి గుర్రం జాషువా అన్నారు.

మనుషులకు, జంతువులకు తేడాలు చెప్పేటప్పుడు నవ్వు ప్రజలకు ఒక వరం అని చెప్పక తప్పదు. హాస్యం మంచిదే కానీ అపహాస్యం మంచిది కాదు అంటూ ఉండడం మనం వింటుంటాం. అపహాస్యం కూడా హాస్యంలో భాగమే కానీ భోగం కాదు. అన్ని రంగాలూ కలుషితమైనట్టే, హాస్యం కూడా కలుషితమై పోయింది. విలువలు దిగజారిపోయాయి. మిగిలిన రంగాలలో కన్నా ముందే హాస్యం చెడిపోయింది. ఈ వ్యవస్థ ఇలా ఉన్నంత కాలం రిక్షావాడు కూడా మోసం చేస్తాడని శ్రీ శ్రీ ఏనాడో కుండబద్దలు కొట్టేశాడు. ఇదే హాస్యానికీ వర్తిస్తుంది. ఏ రంగం లో నయినా ఎగబాకాలంటే ఎంతో కొంత దిగజారక తప్పదు.




గెడ్డం చేస్కున్నాక బ్లేడ్ పారేస్తున్నారా? ఇది తెలిస్తే అలా చేయరు!



కథ-కథనం


**యండమూరి వీరేంద్రనాథ్**

**యర్రంశెట్టి శాయి**





# కొంగుచాటు కృష్ణుడు



**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగపిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండో వాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. సాత్వికరావు ఆత్మహత్య ప్రయత్నంలో బతికిపోయి...లలిత దగ్గరకు చేరతాడు. బోసు కూడా ఆత్మహత్య విఫలయత్నంలో రాధకి ఎదురౌతాడు...

**ఆ తర్వాత...**

**"పాదాలు నొక్కించుకున్న వాడు గాడనే ఆగడు. 'ప్రపంచాన్ని వదిలి పైకి పోతున్నా...ఇంకొంచం పైకి వొత్తు' అంటాడు. మన బేచారీ లడ్కీ అమాయకురాలు. పైన పట్టటానికీ, కింద నొక్కటానికి తేడా తెల్వదు!"**

**"నా కూతురు గురించి అంత తక్కువగా మాట్లాడటానికి సిగ్గు లేదా సలీం."**

**"గలత్ ఫహ్మీ! అపార్థం చేసుకుంటున్నావు భాయ్. నేను అన్నది, 'క్రింద అరికాళ్ళు నొక్కుతూ ఉంటే, 'పైన మోకాళ్ళు నొప్పి' అంటాడని."**

"చచ్చిపోయేవాడికి అలాంటి కోరికలు ఉంటాయంటావా?"

"వాడికే ఎక్కువ ఉంటాయి భాయ్! మొన్న గవర్నమెంట్ భూమి విషయంలో ఆ పొలిటిషియన్ మనల్ని పది కోట్లు లంచం అడిగినాడు గంద! ఆడి వయసెంతో తెలుసా?... 95! నీకు దెల్వనిదేమున్నది?... చచ్చేవాడికే భూమ్మీద ఇంకా ఏదో మిగిలిపోయిందని కక్కుర్తి!"

"మరి ఏం చేద్దాం సలీం?... ఎకరాలకెకరాలు కబ్జా చేసినప్పుడు కూడా నేను ఇంత ఆలోచించలేదు."

"తీసేద్దాం బాస్!"

"వద్దు సలీం! కూతురికి మాట ఇచ్చి ద్రోహం చెయ్యలేను."

"నేను 'లేపేద్దాం' అన్లే జగ్గూభాయ్! 'తీసేద్దాం' అన్న!"

"ఏది?"

"అదే..."

భీకర శ్మశాన సంవేష్టిత కంకాళాల నడుమ నుంచి సాగే విహ్వల విలయోద్ధాత నితాంత నిరాటంక మారుతీ హోరు అకస్మాత్తుగా ఆగిపోతే, 'వళ్ళు గగుర్పాటు చెందే నీరవ నిశ్శబ్దం అక్కడ నాట్యమాడింది' లాంటి భయంకరమైన వాతావరణం ఏమీ అక్కడ నెలకొనలేదు.

జగ్గారావు సలీం వైపు సాలోచనగా చూసి...

"అంతేనంటావా?" అని అడిగాడు.

"అంతే! అంతే!! ఎలాగో నెల రోజుల్లో ఛస్తున్నాడంటున్నావుగందా? బ్రతుకు చివర్లో ఉన్నోడికి బాడీ చివర్లో ఒకటి పోతే నష్టమేం లేదు!"

"సున్తీ చేస్తే బెటర్ ఏమో ఆలోచించు."

"అందులో కొంచెం రిస్కు ఉన్నది భాయ్. ఆడు నెల రోజుల బదులు మరో పది రోజులు గట్ల ఎక్కువ బ్రతికినాడనుకో! నువ్ తాత అవకుండా ఆపేది కష్టం. తీసేసేటప్పుడు చర్మం అయితే ఏమిటి? మర్మం అయితే ఏమిటి? 'కామ్ కియాతో ఆఖరీ తక్ కర్నా' అని నీవే గందా ఎన్నో సార్లు మాకు చెప్పినావ్. బస్. ఆఖరీ తక్ నికలేంగే" అన్నాడు.

"వాడు అమ్మాయికి చెప్తాడేమో?"

"అలా చెప్తే... 'అసలు గీ దునియాలో ఉండవని బెదిరిద్దాం."


ఫించ్ సైయిల్ తమాషాలు

**టిఫిన్ తినే ముందు ఈ వీడియో చూడకపోతే జరిగే నష్టం ఊహించ లేరు!**

"అయినా చెప్తే?... ఈ విషయం తెలిస్తే మా అమ్మాయి నన్ను క్షమించదు సలీం!"

"చెప్పకుండా నాలుక గిట్ల కోసేద్దాం."

"కాగితం మీద వ్రాసి చూపిస్తే?"

"చెయ్యి కూడా కోసేద్దాం భాయ్. పరేషాన్ అవకు."

"అంతేనంటావా? వద్దులే. మొత్తం అంగాలన్నీ కోసేసి ఇస్తే బాగోదు. చిన్న పిల్ల బర్త్-డే కి తల లేని బార్బీ డాల్ గిఫ్ట్ ఇచ్చినట్టుంటుంది. డాక్టర్ని మాట్లాడు.'.

"దీనికి డాక్టరూ, మత్తు ఎందుకు?... మా చార్మినార్ ఏరియాలో రాషుద్దీన్ ఉమయాద్ అబ్బాసిద్ ఫాత్మిద్ కాములాక్ సేల్కిస్ అని ఒకడున్నాడు. సున్తీలకి ప్రసిద్ధి. కోసిన చోట సెప్టిక్ అవకుండా గాయం మీద సారా పోసి, కాల్చిన ఊచతో ఎర్రగా వాత పెడతాడు. మొత్తం అరగంటలో అయిపోద్ది."

"సరే అలాగే చెయ్యి... ఆ ఆనందరావు ఎక్కడున్నాడో పట్టుకుని అరగంటలో చార్మినార్ తీసుకెళ్ళు. అమ్మాయికి చెప్తే ప్రాణం పోద్ది అని చెప్పు!" అంటూ లేచాడు జగ్గూభాయ్.

✦✦✦

ప్రపంచం నిద్రపోతోంది. ఊరంతా నిశ్శబ్దంగా ఉంది. అర్ధరాత్రి అవుతోంది.

ఆ నిశ్శబ్దంలోంచి అకస్మాత్తుగా ఒక భయంకరమైన కంఠం బొంగురు స్వరంతో.... "చేతన్ చేన్.. తోడన్ తోన్..." అని అరిచింది.

సాత్వికరావు బెదిరిపోయాడు.


ఇంటి పక్కనే ఏదైనా శ్మశానం ఉందేమో, ఎవరన్నా ఎవరికైనా చేతబడి చేస్తున్నారేమో అనుకుని భయపడ్డాడు.

"నిన్, నున్, లన్.." అని మళ్ళీ గట్టిగా వినిపించింది. అతడికి వళ్ళంతా చెమటలు పట్టాయి. గొంతు తడి ఆరిపోయింది.

ఆ మాటలు ఎక్కడినుంచి వస్తున్నాయా అని చూస్తే పక్కనే ఒక స్త్రీ కనపడింది. ఒక క్షణం అర్థం కాలేదు.


ఆమె ఎవరు? తనలాంటి ప్రవరాఖ్యుని కౌగిలిలో ఉన్న ఈ వరూధిని ఎవరు? గుర్తొచ్చింది. లలితాదేవి..!

ఆమె తెలుగు లెక్చరర్ అని అతడికి తెలీదు.



నిద్రలో ఈ పొరపాటు చేస్తే ఇక అంతే! మీ డబ్బు మంచినీళ్లలా ఖర్చు అయిపోతుంది.

థంబ్ నెయిల్ తమాషాలు




నిద్రలో 'ఓ, ఓరీ, ఓయీ, ఓసీ' అంటూ సంబోధన ప్రథమా విభక్తి కలవరిస్తోంది.

గడియారం వైపు చూశాడు. పదకొండున్నర అవుతోంది.

పక్కనే లలిత తనకాళ్ళ మీద కాళ్ళు వేసుకొని పడుకొని నిద్ర పోతోంది. నెమ్మదిగా ఆమె కాలిని తొలగించటానికి ప్రయత్నించాడు. తీరా కాలంతా తీసే సమయంలో గట్టిగా "వలనన్, కంటెన్, పట్టి, లోన్, లోపలన్" అని అరిచి మళ్ళీ పడుకుంది.

"మేడం!" అన్నాడు.

"కొరకున్... కై..." అంది.

అతడు లేవటానికి ప్రయత్నించే సరికి .... ఆమెకు పూర్తిగా మెలకువ వచ్చేసింది. అతను కూడా మేలుకొని ఉండటం చూసి పూర్తిగా అతని మీదకు వాలిపోయి ముద్దు పెట్టుకుంది.


సాత్వికరావు తట్టుకోలేక పోతున్నాడు.

ప్రత్యూషంలో భూదేవిని నమస్కరించే పొద్దు తిరుగుడు పువ్వు, మధ్యాహ్నపు ఎండకు ప్రభావితం అయినట్టుగా ఉంది అతడి పరిస్థితి.

మనసు మాత్రం 'తప్పు' అని చెపుతోంది.

"ఈ ఒక్కరాత్రి మీరా సైన్స్ పుస్తకాల్ని మర్చిపోండి. ఇదే మన పెళ్ళయిన రోజు. ఆ రాత్రి సరిగ్గా పన్నెండు గంటల అయిదు నిముషాలకే మనం ఒకటయాము. గుర్తులేదూ? అందుకని మనం..."

సినిమాల్లో దెయ్యం అరిచినట్టు- 'రా రా రా' అని మనసు తొందర పెట్టింది. ఆమె పెదాలను అందుకోబోయాడు. 'వద్దు వద్దు-వద్దు' అంటూ విలువ హెచ్చరించింది.




వెనక్కి జరిగాడు. ఆమె మొహం ముందుకు జరిపింది. ఆమె చెక్కిళ్ళు అద్దంలా మెరుస్తున్నాయి. అద్దంలో అంతరాత్మ 'తప్పు-తప్పు-తప్పు' అని చెప్పింది.

ఒక్క ఉదుటున లేచి "ఇప్పుడే బాత్‌రూంకి వెళ్ళి వస్తాను" అని చెప్పి, ముందు గదిలోకి నడిచి, శబ్దం రాకుండా బయట తలుపులు తీసి రోడ్డు మీదకు చేరుకున్నాడు.

అక్కడి నుంచి శరవేగంతో తన ఇంటి వేపు పరిగెత్తటం మొదలుపెట్టాడు.

అర్ధరాత్రి వరకు ఎక్కడెక్కడో తిరిగి సరిగ్గా అదే సమయంలో ఇంటికి చేరుకున్నాడు చంద్రబోస్.

కాలింగ్ బెల్ కొట్టబోయి... తలుపు తీసి ఉండటం చూసి ఆశ్చర్యపోయి... లోపలకు నడిచాడు. బట్టలు చెదిరి పడుకొని ఉన్న భార్యను చూశాడు.

"అలా చూస్తారేం? రండి!..." అన్నట్టు అర మోడ్పు కన్నులతో చేతులు సాచింది.

అతడామెని ఆ భంగిమలో ఎప్పుడూ చూడలేదు. ఇంతకాలం తనకూ, తన భార్యకూ విభేదాలు రావటం, పోట్లాడుకోవటం... వీటి వెనుక కారణం అర్థమయింది.

క్షణంలో నిర్ణయం తీసుకున్నాడు. 'ఇంక జన్మలో వద్దు' అనేటంతగా తనిప్పుడు ఆమెను ప్రణయంలో ఓలలాడించాలి!

అల్మరా లోంచి ఎలుక (మీద ప్రయోగించిన) మందు బయటకు తీశాడు.

'...ఎటువంటి సైడ్-ఎఫెక్ట్ కలిగినా సరే..!

పవన్ కళ్యాణ్ షాక్ ఇచ్చాడు! ఏం చెప్పాడో వింటే అసలు నమ్మలేరు!


మరణం కౌగిలించుకున్నా సరే!... ఇవాళ ఇది తాగాలి! లలిత అంతు తేల్చాలి!...' అనుకుంటూ...

సీసాలోని మందు అమాంతం ఒక గుక్కెడు తాగేశాడు.

ఒక్క క్షణం! అంతే...!

అతడి శరీరమంతా ఏదో మార్పు చెందసాగింది. రోమములు మేకులైనవి. అంగములు విహంగములైనవి. చేతులు శరములైనవి. కనులు ఎరుపులైనవి. నడుములు విరుపులైనవి.

సంజీవని కోసం హనుమంతుడు ఎగిరినట్టు, నేల మీద నుంచి గాలిలోకి, అక్కడినుంచి మంచం మీదకీ మన్మథుడే ఈర్ష్య పడేలా గెంతాడు.




'ధాండ దధాండ ధాండ నినదంబుల జాండము నిండ మత్త వేదండము నెక్కి'నట్టున్న భర్తను చూసి లలిత కెవ్వున కేక వేసింది.

చదువరీ! ఆ కేక భయంతో వేసినదా?... ఆనందముతో వేసినదా... తరువాత చర్చించెదము.

"కదలకుమీ ధరాతలమ..! కాశ్యపి బట్టు ఫణీంద్ర" అని రామాయణంలో ఒకచోట మొల్ల వ్రాస్తుంది.

శ్రీరాముడు శివధనస్సు ఎత్త బోతోంటే, లక్ష్మణుడు సీతతో, "అమ్మా! రాబోయే దృశ్యం చూసి నువ్వు బెదరకు" అంటాడట.

ఆ ధనుర్భంగ శబ్దానికి భూమి కదలకుండా "ఆదిశేషువా ఆయాస పడకు. వరాహమా వదలకు, కూర్మమా కూలకు. భూకంపము రాకుండా జాగ్రత్తగా పట్టుకోండి" అని చెప్పిన పద్యము ఇది. అద్భుతం అత్యద్భుతం.

ఆ విధంగా గది గోడలు అరఘడియ కాలము అదృష్టవశాత్తు కూలకుండా గడిచిన తర్వాత లలిత– "మీరు నన్ను క్షమించాలండి" అన్నది. **(సశేషం)**





ఈ కూర ఇలా రోజూ తింటే మీ ఎత్తు పెరుగుతుంది... ఇక డాక్టర్లతో పనుండదు!! ఫీంబ్ నైయిల్ తమాషాలు




**ప్రతి నెలా ఇతర భాషలకు చెందిన ఒక భారతీయ కార్టూనిస్టుల పరిచయం**

**నిర్వహణ: నాగిశెట్టి**

ఈ నెల కార్టూనిస్ట్- **శ్రీ నాగనాథ్ గౌరీపుర**



**జి.**ఎస్.నాగనాథ్ కర్ణాటక కార్టూనింగ్ రంగంలో సుపరిచితమైన పేరు. దశాబ్దాలుగా అన్ని కన్నడ వార్తా ప్రచురణలలో ఈయన కార్టూన్లు ప్రచురింపబడుతున్నాయి.

ఈయన పూర్తి పేరు శ్రీనాగనాథ్ గౌరీపుర.

చల్లకెరె, చిత్రదుర్గ జిల్లాలో 16.0.1968న వీరు పుట్టారు. ప్రస్తుతం బెంగళూరులో భార్య, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు.

**వృత్తిపరమైన ముఖ్యాంశాలు**

వివిధ పాఠ్యపుస్తక ప్రాజెక్టులలో పనిచేసిన నైపుణ్యం కలిగిన ఇల్లస్ట్రేటర్. చేతితో (మాన్యువల్‌గా) అలాగే డిజిటల్ రూపంలో కూడా చిత్రాలను సృష్టించగలరు. అడోబ్ ఫోటోషాప్, ఐప్యాడ్‌లో ప్రోక్రియేట్, ఇల్లస్ట్రేటర్, యానిమేట్ వంటి సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను ఉపయోగిస్తారు.

అన్ని ప్రముఖ కన్నడ వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్లలో 20,000 కంటే ఎక్కువ కార్టూన్లు ప్రచురించబడ్డాయి.

25,000 కంటే ఎక్కువ కారికేచర్‌లు చేశారు. కారికేచర్‌లను (డిజిటల్ మరియు మాన్యువల్ రెండింటినీ) సృష్టించడంలో నిపుణుడు.

కర్ణాటకలోని దావణగెరెలోని కాలేజ్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్ నుండి ఫైన్ ఆర్ట్స్ డిప్లొమా (5 సంవత్సరాల కోర్సు)లో ర్యాంక్ హోల్డర్.

ఐటీ రంగంలో ఇరవైఆరు సంవత్సరాలకు పైగా క్రియేటివ్ డిజైనర్‌గా పనిచేశారు.

ముద్ర కమ్యూనికేషన్స్ యాడ్ ఏజెన్సీలో గ్రాఫిక్ ఆర్టిస్ట్/ఇల్లస్ట్రేటర్‌గా, కిర్లోస్కర్ మల్టీమీడియాలో కార్టూన్ క్యారెక్టర్ క్రియేషన్ ఆర్టిస్ట్‌గా, స్విస్ సాఫ్ట్ ఇండియా, రాఫెల్స్ సాఫ్ట్‌వేర్, ఎంఫాసిస్ మరియు డెల్ ఈఎంసీలలో గ్రాఫిక్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు.


ప్రస్తుతం ఫ్రీలాన్స్ ఇల్లస్ట్రేటర్, కార్టూనిస్ట్ మరియు యానిమేటర్‌గా పనిచేస్తున్నారు. పాఠశాల పాఠ్యపుస్తకాలు, యాడ్ ఏజెన్సీలు మరియు వివిధ క్లయింట్‌ల కోసం సోషల్ మీడియా డిజైన్‌లు, హోటల్ ఇంటీరియర్ల కోసం కుడ్యచిత్ర డిజైన్లను అందిస్తున్నారు.


వీరి చిత్రాలు (ఇల్లస్ట్రేషన్లు) అనేక పాఠశాల ప్రచురణలలో ఉపయోగించబడ్డాయి మరియు వివిధ పాఠశాల పాఠ్యపుస్తకాలలోని కథా వస్తువుల కోసం నేను వేల సంఖ్యలో ఇల్లస్ట్రేషన్లను సృష్టించారు.

వివాహాలు, కార్పొరేట్ సమావేశాలు వంటి ఈవెంట్‌ల కోసం లైవ్ కారికేచర్‌లను ప్రదర్శిస్తున్నారు.

**అదనపు సమాచారం & అవార్డులు**

✦2008లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 'AIDS' అనే థీమ్‌పై అఖిలభారత స్థాయి కార్టూన్





ఫన్ బై సెయిల్ తమాషాలు

**కుక్కలకు దెయ్యాలు కనిపిస్తాయో లేదో ఇది చూసి మీరే చెప్పండి!**










పోటీలో రెండవ బహుమతి లభించింది.

✦ ఇండియన్ ఇంక్.ఆర్ట్ (హైదరాబాద్ నుండి) నుండి అఖిల భారత స్థాయి కార్టూన్ పోటీలో మూడవ బహుమతి లభించింది.

✦ 1994లో 'తరంగ కన్నడ వీక్లీ' 10వ వార్షికోత్సవ కార్యక్రమంలో మొదటి బహుమతి లభించింది.

✦ జనవరి 2022లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కార్టూన్ వాచ్ మ్యాగజైన్ నుండి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు.

✦ 2021లో కుందాపూర్‌లో జరిగిన 'కార్టూన్ హబ్బా' ఉత్సవంలో సన్మానం అందుకున్నారు.

✦ 2002 సంవత్సరంలో కర్ణాటక రవాణా శాఖ నుండి రోడ్డు భద్రత థీమ్‌పై మూడవ బహుమతి లభించింది.

✦ 2009లో బెంగళూరులోని ఇండియన్ కార్టూన్ గ్యాలరీలో కార్టూన్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.

✦ ధార్వాడ్ మరియు కుప్పళిలో కర్ణాటక మాధ్యమ అకాడమీ నిర్వహించిన కార్టూన్ వర్క్‌షాప్‌లలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు.

✦ లెజెండ్ కార్టూనిస్ట్ శ్రీ ఆర్.కె.లక్ష్మణ్‌గారి మార్గదర్శకత్వంలో నాగ్‌పూర్, మహారాష్ట్రలోని సౌత్ సెంట్రల్ కల్చరల్ జోన్ నిర్వహించిన కార్టూన్ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

✦ కార్టూన్ రంగంలో శ్రీనాగనాథ్ విజయానికి సంబంధించి బెంగళూరు దూరదర్శన్ ద్వారా ఇంటర్వ్యూ ప్రసారమయింది.

✦ కర్ణాటక లలిత కళా అకాడమీ నిర్వహించిన కన్నడ యూనివర్సిటీలో కార్టూన్ వర్క్‌షాప్‌లకు రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు.

✦ కర్ణాటక చిత్రకళా పరిషత్ మరియు కావా మైసూరు విద్యార్థులకు ఐదు రోజుల వర్క్‌షాప్, మరియు దావణగెరెలోని కాలేజ్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు.

✦ బెంగళూరు, మంగళూరు, మైసూరు, ఢిల్లీ, హైదరాబాద్ మరియు జర్మనీలలో వివిధ సందర్భాలలో అనేక గ్రూప్ కార్టూన్ ఎగ్జిబిషన్‌లలో పాల్గొన్నారు.

✦ ప్రస్తుతం కర్ణాటక కార్టూనిస్ట్స్ అసోసియేషన్ సెక్రటరీగా పనిచేస్తున్నారు.

✦ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్‌లో ట్రస్టీగా ఉన్నారు.

✦ 'ఉత్థాన' అనే కన్నడ మ్యాగజైన్‌లో ప్రతినెలా 'హాస్యోత్థన' అనే కార్టూన్ కాలమ్ ప్రచురిస్తున్నారు.

పై వివరాలు చూస్తుంటే మనకు క్రియేటివ్ మైండ్ ఉన్నవారికీ ఎంత పొటెన్షియల్ ఉంటుందో అనే విషయం అర్థమవుతుంది.

ఒక కార్టూనిస్ట్ అయివుండి ఇన్ని రంగాలలో తమదైన ముద్రా వేసిన నాగనాథ్‌గారికి మన తెలుగు కార్టూనిస్టులందరి తరఫున అభినందనలు తెలియచేద్దాం.

అంతేకాదు, ఈయన వ్యయ ప్రయాసలకోర్చి కన్నడ కార్టూనిస్టుల డైరెక్టరీని కూడా రూపొందించారు.

వీరిని చూసి యువ కార్టూనిస్టులు స్ఫూర్తిని పొంది కార్టూనిస్టుగా తమకున్న శక్తిని మరింతగా విస్తరింపజేయాలి.

**ఇమెయిల్ చిరునామా:** gsnaganath@gmail.com
**సోషల్ మీడియా: ఫేస్‌బుక్:** https://www.facebook.com/naganathgs /
**ఇన్‌స్టాగ్రామ్:** https://www.instagram.com/naganathgowripura/

తెలంగాణ రాజకీయాలలో భారీ ట్విస్ట్.... షాక్ లో ప్రజలు!

థంబ్ నెయిల్ కథల పోటీలో బహుమతి పొందిన కథ

సింహప్రసాద్, 9849061668

# హీరో పడగ్గదిలో ముఖ్యమంత్రి కూతురు! పట్టపగలే రాసక్రీడలు !



**హాయ్ హలో బాస్! నేను మీ సన్యాసిని. మీరు నమ్మలేని పచ్చి నిజాలు హాట్ హాట్‌గా వడ్డించడానికి మీ ముందుకు వచ్చేసాను... సంచలన వార్తని రెవీల్ చేసే ముందు ఒక విజ్ఞప్తి. నా ఛానల్‌ని లక్షలాదిమంది చూస్తున్నారు గాని... ఎవరూ సబ్‌స్క్రైబ్ చేయడం లేదు. మీ ప్రోత్సాహమే నా ఊపిరి గనుక ఇప్పుడే నా ఛానల్ కు సబ్‌స్క్రైబ్ చేసి, ఆ పక్కన ఉన్న బెల్ కొట్టండి. మరిచిపోకు బాస్!**

ఈ వీడియోని ఏ క్షణంలోనైనా నిషేధించే ప్రమాదం ఉంది గనుక తక్షణం మీ బంధు మిత్రులందరికీ షేర్ చేసేయండి... ఒక పని అయిపోతుంది. ఇక మేటర్ లోకి దిగిపోతాను...

హీరో నందన్ గురించి అతని సినిమాల గురించి వాటి జయాప జయాలు గురించి మీకు చాలానే తెలుసు... కానీ అతడి వ్యక్తిగత జీవితంలోని భయంకరమైన నిజాల సంగతి మీకు తెలీదు. వాటిని ఈ వీడియోలో మీ ముందుకు తీసుకురాబోతున్నా...

ఇప్పుడు నందన్ ప్రముఖ హీరోయే... చేతి నిండా సినిమాలు ఉన్నవాడే కానీ ఒకప్పుడు ఏమిటి?...

అతడి తల్లిదండ్రులు ఎవరు? హీరో నందన్ 1993 ఆగస్టు రెండో తారీఖున పుట్టాడు. అతని తండ్రి హరినాథ్.చిరుద్యోగి. అతడి తల్లి భాగ్యం. పిల్లలకు సంగీత పాఠాలు చెప్పి ఎంతో కొంత సంపాదించేది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందట. బారసాలనాడు ఎదురుగా పుస్తకం నగలు లడ్డూలు పూలు పండ్లు పెడితే... చిన్నారి నందన్ ఏం పట్టుకున్నాడో తెలుసా?

గోడకు అంటించిన సినిమా పోస్టర్! అదిగో ఆ క్షణమే అతడి తండ్రి తన కొడుకుని పెద్ద హీరో చెయ్యాలని డిసైడ్ అయిపోయాడు! చిన్నప్పుడు నందన్ బాగా చదివేవాడు కాదు. యావరేజ్ కుర్రాడు. అల్లరి చిల్లరిగా తిరిగేవాడు. హరిశ్చంద్ర నాటకం ఆడటానికి ఊళ్లోకి వచ్చిన నాటక సమాజంలో లోహితాస్యుడు పాత్రధారి జ్వరపడటంతో ఒక బాల నటుడి కోసం వెతుకుతుంటే హరినాథ్ నందన్ని తీసుకెళ్ళాడు. గొప్ప నటుడని పొగిడేశాడు.

'నటించక్కర్లేదు జస్ట్ నిలబడితే చాలు, పరువు నిలుస్తుంది.' అన్నారు. కానీ నందన్‌లోని నటుడు స్టేజి మీద గొప్పగా నటించేసాడు. సినిమాలు

థంబ్ నెయిల్ తమాషాలు

ఇది తింటే రక్తనాళాలలోని కొవ్వంతా, ఎవరో స్పూన్ తో గీకేసినట్లు మటుమాయం!

చూసొచ్చి హీరోలని చక్కగా అనుకరించేవాడు.

అతడి మిత్రులు పొగడ్తలతో ముంచెత్తేవారు. సినిమాల్లోకి వెళ్ళమని ఎగదోసేవారు!

అప్పు చేసి, సినిమాల్లో అదృష్టం పరీక్షించుకోమని హైదరాబాద్ పంపించాడు అతడి తండ్రి.

స్టేషన్లో ఓ అద్భుతం జరిగింది.

అదే ట్రైన్ కోసం స్టేషన్‌కు వచ్చిన దర్శక నిర్మాత కామేశంగారు అతడ్ని చూసి ముచ్చట పడి, 'సినిమాల్లో నటిస్తావా?' అనడిగారు... చూడండి అదృష్టం ఎలా వెతుక్కుంటూ వచ్చిందో! తిన్నగా కృష్ణానగర్ వెళ్లి, ఆ దర్శక నిర్మాత ఆఫీసు చుట్టూ రెండేళ్లు చక్కెర్లు కొట్టాడు. సదరు సినిమా మొదలవలేదు.

ఖాళీగా ఉండటం ఎందుకని ఫిలిం ఇన్‌స్టిట్యూట్లో చేరి శిక్షణ తీసుకున్నాడు.


ఒక రోజున అతడి రూమ్మేట్ కోసం ఒకరు వచ్చారు. అతను ఎవరో తెలుసా? ప్రఖ్యాత దర్శకుడు రామ్‌చందర్.

నందన్ని చూసి– "నువ్వే నా 'వీడు సూపరెహె ' సినిమా హీరోవి !" అనేశారు!

ఆ తర్వాత మరి వెనుతిరిగి చూడలేదు.

వరుసగా మూడు హిట్లు. ఆ తర్వాత నాలుగు ఫ్లాప్ అయినా అతడి ఆడఫాన్స్‌లో

## థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్




క్రేజ్ తగ్గలేదు. వేగంగా ఎదిగి సూపర్ హీరో అయిపోయాడు.

హీరో నందన్ జూబ్లీహిల్స్‌లో కట్టిన సూపర్ డూపర్ భవనం ఇదిగో ఇదే.

మూడో అంతస్తులో ఒక పెద్ద ఆల్బమ్ ఉంది. అందులో తన అభిమానుల ఫోటోలన్నీ పేస్ట్ చేశాడు.

వాటిలో ఏఏ ప్రముఖుల ఫోటోలున్నాయో తెలుసా?...

కాసేపు గుండెల్ని చిక్కబట్టుకో బాస్. మాజీ ముఖ్యమంత్రి కూతురి ఫోటో కూడా ఉందోచ్!

అదీ బాస్ ఇవాల్టి హాట్ న్యూస్.

మీ అభిప్రాయం దిగువన ఇచ్చి, లైక్ కొట్టు బాస్. మళ్ళీ రేపు మైండ్ బ్లోయింగ్ కంటెంట్ తో మీ ముందుకు వస్తాను. బై...

మీ సన్యాసి!

### తమాషా థంబ్‌నెయిల్ కామెడీ కామెంట్

ఇలా చేస్తే మీ ఫ్యాన్ ఎంత తిరిగినా కరెంట్ బిల్ పెరగదు!

**స్విచ్ వేయకుండా మనం తిప్పడమే!**

ఇది పూర్తిగా చూడకపోతే... మీ నీరసానికి మీరే కారకులౌతారు.

**పూర్తిగా చూశాకే... నీరసం వచ్చింది.**

రేవంత్ రెడ్డి చెప్పిన ఈ ఒక్క మాటతో దెబ్బకు అందరూ సైలెంట్!

**సైలెన్స్ ప్లీజ్! అనుంటారు.**

బీరువాలో చీరల కింద తమలపాకులో ఇది కలిపి పెడితే, డబ్బే డబ్బు!

**డబ్బు మాటెలా ఉన్నా... చీరలన్నీ పాడైపోయాయి!**

ఇలా చేస్తే షుగర్ రమ్మన్న రాదు!

**షుగర్‌ని రమ్మనడానికి నాకేమన్నా పిచ్చా!**

మీ భార్య మీతో గొడవపడకూడదంటే, ఇదొక్క చిట్కా చాలు!

**పెళ్ళి మానేయడమే!**

మీరిది చదవకపోతే మీరు బ్రతికున్నా వేస్టే!

**హమ్మయ్య! బ్రతిపోయాను!!**


ఆటో వెనక సీట్లో 500 రూపాయల నోటు! నిజమా కాదా?

థంబ్ నెయిల్ తమాషాలు

థంబ్ నెయిల్ కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# ఒక్క ఆకు చాలు

యస్. నాగేందర్ నాథ్ రావు, 9963822520



**చెంగయ్య కన్నార్పకుండా ఆ రెండింటినే చూస్తున్నాడు. చూపు పక్కకు తిప్పుకోవడం అతనికి సాధ్యం కావడం లేదు. అతని మెదడు నిండా టెన్షన్. ఏదో ఉత్కంఠ.**

**ముందుకు వంగి చూస్తున్న అతని కళ్ళకు ఆ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి.**

**జిమ్ములో దండీలు తీస్తున్నట్లుగా చేతులు నేలకు ఆనించి ఛాతిని పైకి, కిందికి లేపుతూ తల ఊపింది తొండ. దానికి ఎదురుగా తోక ఊపుతూ విలాసంగా కదిలింది ఉడుత.**

ఐదు నిమిషాల నుండి వాటినే చూస్తున్నాడు చెంగయ్య. వాటి మధ్య జరుగుతున్న పోరాటాన్ని తన మొబైల్ ఫోన్లో బంధించి, యూట్యూబ్ వీడియోలో పెట్టాలని అతని ఆలోచన. ఎంతో నేచురల్ గా కనిపిస్తున్న వాటి ఫైటింగ్, బాగా వైరల్ అవుతుంది అనుకున్నాడు.

"ఈ భయంకర యుద్ధం-నరాలు చిట్లిపోయే సస్పెన్స్" అంటూ థంబ్ నెయిల్ పెట్టొచ్చు, అని చెంగయ్య మెదడులో ఎన్నో ఆలోచనలు ఉరకలు వేస్తున్నాయి.

అకస్మాత్తుగా గాల్లోకి ఎగిరిన ఉడుత, తొండమీదికి దాడి చేయ బోయింది. బలంగా వీపు మీద ఒక చరుపు పడేసరికి, 'అమ్మా' అని అరుస్తూ నేలపై బోర్లా పడి పోయాడు చెంగయ్య.

కళ్ళు చీకట్లు కమ్మాయి. కొట్టిన చేయి, కాలర్ పట్టి పైకి లేపింది. చెంగయ్య కష్టంగా శ్వాస పీలుస్తూ ఆ వ్యక్తి వైపు చూశాడు.

ఆరడుగుల బలమైన విగ్రహం. అతను తనను ఎందుకు కొట్టాడు, ఎందుకు లేపాడు, అర్థం కాలేదు.

గొంతు పెకల్చుకుంటూ... 'సార్' అని గొణిగాడు.

థంబ్ నెయిల్ తమాషాలు
స్టార్ హీరో హమేష్ బాబు సడెన్‌గా సెట్ వదిలి వెళ్లాడు.... కారణం తెలిస్తే షాకే!!

"నీ పేరు చెంగయ్య కదా!"

"అవును సార్!"

"నా పేరు రమేష్ యాదవ్. అందరూ ఆది పైల్వాన్ అంటూ ఉంటరు. దా...మా ఇంటికి పోదాం రా!..." అంటూ గొర్ర గొర్ర లాక్కు పోయాడు యాదవ్.

"అసలు ఏం జరిగింది సార్?!" అన్నాడు వణుకుతూ.

"ఏం జరగలేదు... ఆకు తిందువు రా... ఒక్క ఆకు తిను!"


"అర్థం కాలేదన్న. జర ఏం సంగతో చెప్పా రాదే..."

"అదే, చెప్తరా తమ్మి! గందుకే కదా ఇన్ని దినాల నుంచి, నిన్ను ఎతికి, ఎతికి పట్టు కున్నది. ఇదే మా ఇల్లు! దా..." అంటూ ఇంట్లోకి తీసుకుపోయాడు యాదవ్.

"ఒసేయ్ మంగతాయారూ! ఇటు చూడు, ఆ యూట్యూబ్లో వీడియో పెట్టినోడు వీడే. 'ఒక్క ఆకు చాలు- అన్ని రోగాలు మాయం' అంటూ రాసిండు కదా. వీడిని దొరకబట్టిన. నువ్వే అడుగు" అంటూ అరటి ఆకు ముందు కూర్చోబెట్టిండు. పొడవాటి అరటి ఆకు పరిచి వుంది. పెద్ద ఆకు. ఆరడుగులు ఉంటుంది.

అరటి ఆకులో భోజనం పెడతారేమో... అనుకున్నాడు చెంగయ్య.

### థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్




"ఇంత పెద్ద ఆకులో అన్నం పెడతరా సార్. దీంట్లో పావు భాగం ఆకు ముక్క సరిపోతది కదా విస్తరికి!" అన్నాడు బిడియంగా.

"అన్నమా నీ పిండాకూడా!... రోజూ ఒక్క ఆకు తింటే ఏం రోగం ఉండదని వీడియోలో రాసినవు కదా. అది చూసి నా భార్య, నాతోటి రోజూ ఒక ఆకు తినిపిస్తున్నది. అదే అరిటాకు. అదే ఆకు. నువ్వు ఇప్పుడు తినాలి!"

కళ్ళు గిర్రున తిరిగి... గతం గుర్తుకు వచ్చింది చంద్రయ్యకు.

తను చేసిన వీడియోలో పెట్టిన థంబ్ నెయిల్ గుర్తుకు వచ్చింది.

'ఒక్క ఆకు చాలు-వంద రోగాలు మటాష్' అంటూ తాను యూట్యూబ్లో పోస్ట్ చేసిన వీడియో గుర్తుకు వచ్చింది. దానికి వ్యూస్ బాగానే వచ్చాయి.

"అది నేను మునగాకు గురించి రాశాను కదా?" అని దబాయించాడు.

వెంటనే యాదవ్ భార్య ప్రత్యక్షమైంది.

ఆ భారీకాయం చేతిలో భారీ రొట్టెల కర్ర ఉన్నది. ఆమెను చూసేసరికి చెంగయ్యకు నిలువు గుడ్లు పడ్డాయి.


"యూట్యూబ్ వీడియో మొత్తం ఏదో సోది చెప్పి, చివర్లో ఎక్కడో కొద్దిగా, మునగాకు తినండి, అని చెప్తే సరిపోతుందా? థంబ్ నెయిల్ నిండా రకరకాల ఆకులు పెట్టి, ఒక్క ఆకు తినండి అని చెబితే వ్యూస్ పెరుగుతాయి. కాని దొరుకుతే... పులుసుగారి పోతుందని అనుకోలేదూ కదా!... దంచుకోవే మంగ తాయారూ!" అన్నాడు యాదవ్.

భారీ కాయం ముందుకు కదిలి రొట్టెల కర్ర పైకి ఎత్తింది.

కళ్ళు చీకట్లు కమ్ముతుండగా అరటి ఆకు మీద బోర్లా పడిపోయాడు చెంగయ్య.

పాపం స్పృహ తప్పిపోయాడు.

### థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్





ఉదయం నిద్రలేచి టాయ్-లెట్ కు వెళ్ళేముందు ఇది తాగితే షాకింగ్ రిజల్ట్!

థంబ్ నెయిల్ తమాషాలు

**థంబ్ నెయిల్ కథల పోటీలో బహుమతి పొందిన కథ**

# ఆ థంబ్ నెయిల్స్ తగలెయ్యా...!

గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969



**అప్పటివరకూ చిరునవ్వుతో చక్కగా ఫోన్ చూస్తున్న సుబ్బారావ్ మొహం, ఒక్కసారిగా ఎర్రగా మారిపోయింది.**

**చిరాకు, కోపం, అసహనం, ఇలా అన్నీ అతని మొహంలో తన్నొచ్చినట్టు క్లియర్‌గా కనిపిస్తున్నాయ్. అలా కొద్ది సేపటికే, చింతాకంత ఉన్న అతని చిరాకు, అరిటాకు సైజుకి పెరిగి పోయింది. దాంతో పాటే అతని కోపం కూడా పెచ్చు పెరిగి పోయింది. అసహనం హెచ్చు మీరిపోయింది...**

**దాంతో చూస్తున్న ఫోన్‌ని దూరంగా విసిరేసాడు.**

అది చూసి వెల్ళిపోయిన లక్ష్మమ్మ, ఆ విసిరేసిన ఫోన్‌ని చేతిలోకి తీసుకుని, "ఏంటండీ మీ సెల్ ఫోను ఉన్నట్టుండి అలా విసిరిపారేసారు. కొంపదీసి ఫోన్ షాక్ లాంటిదేవైనా కొట్టిందా?" అడిగింది.

"షాక్ కొట్టడం కాదు... విసుగు పుట్టింది. ఈ మధ్య కాలంలో కొందరు దరిద్రులు పెట్టే, యూట్యూబ్ థంబ్ నెయిల్స్ చూసి, ఎంతో ఆశగా, ఆత్రంగా ఆ వీడియో పై క్లిక్ చేస్తున్నాను. తీరా ఆ వీడియో ఓపెన్ చేసి చూస్తే... పెట్టిన వాడిని బెయిల్ రాకుండా జైల్లో పెట్టించా లన్నంత కోపం వస్తోంది నాకు!" చెప్పాడు మంటగా.

"ఏవైందండి?... పావురంలా ప్రశాంతంగా ఉండే మీలో, అగ్గిలా మండిపోయేంత అశాంతినీ, ఇంత కోపాన్నీ తెప్పించిన ఆ థంబ్ నెయిల్ ఏవిటండి?" ఆశ్చర్యపోతూ అడిగింది.

"ఏవిటీ అని అంత నెమ్మదిగా అడుగుతున్నావా? ఇప్పుడు నేను చూసిన థంబ్ నెయిల్, షుగర్ పూర్తిగా పోవాలంటే ఈ ఒక్క పని చేయండి చాలు, మీకు షుగరుందనే విషయం కూడా మీరు మర్చి పోతారు అని పెట్టాడు.. పైగా ఆ థంబ్ నెయిల్‌తో పాటు, ఎనభై ఏళ్ళ వృధుడు కేజీ స్వీట్ బాక్స్ చేతిలో పట్టుకుని... ఒక స్వీట్ నోట్లో

థంబ్ నెయిల్ తమాషాలు

**టీ, కాఫీ ఏది తాగితే మీ వాయిస్ సింగర్స్ లా మారి పాటలు పాడగలదో తెలుసా?**

పెట్టుకుని ఉన్న బొమ్మ కూడా పెట్టాడు. సరే కదా అని ఆశగా, ఆత్రంగా ఆ వీడియో ఓపెన్ చేయగానే... అందరూ నా వీడియోలు చూస్తున్నారు కానీ, సబ్‌స్క్రైబ్ చేయడం లేదు, కనుక మీరు ఈ చానల్‌ని ఇంకా సబ్‌స్క్రైబ్ చేయక పోతే... ఇప్పుడే ఈ క్షణమే సబ్‌స్క్రైబ్ చేయండీ... గంట సింబల్ మీద నొక్కండీ లాంటి వెధవ సోదంతా చెప్పాడు... తర్వాత విషయంలోకి వచ్చి, మధుమేహం పూర్తిగా పోవాలంటే మంచి డాక్టర్ దగ్గరికి వెళుతూ, మందులు వాడుతూ, ఆహారపు అలవాట్లు వాళ్ళు చెప్పినట్టు పాటించండి చాలు! అని అటు తిప్పి ఇటు తిప్పి చెప్పి, టక్కున వీడియో ముగించాడు... ఆమాత్రం నాకు తెలియదూ! ఇన్నాళ్లుగా నేను చేస్తుంది అదేగా!" అన్నాడు పళ్ళు నూరుతూ.


దానికి లలిత చిన్నగా నవ్వి–

"సరిపోయింది...అలా అయితే, నేను చూసిన థంబ్ నెయిల్ తాలూకా వీడియో కానీ మీరు చూసుంటే, ఫోన్ విసరడం కాదు, కసిగా నేలకేసి కొట్టి పగలగొట్టేవారు!"

"అవునా?!..." అని క్షణం ఆశ్చర్యంగా చూసి...

"ఇంతకీ ఏంటా దరిద్రపుగొట్టు థంబ్ నెయిల్?" అడిగాడు.

**థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్**




"ఇదొక్కటి వాడితే మోకాళ్ళ నొప్పులు ఉన్న వాళ్లు, అసలు మోకాళ్ళ నొప్పులు లేకుండా, ఇల్లంతా కలియ తిరుగుతూ... ఇంటి పని చకచకా చేసుకోవచ్చు అంటే... కొండంత ఆసక్తితో అది ఏవిటా అని చూశాను.

తీరా ఓపెన్ చేసి చూస్తే, ఎలక్ట్రిక్ వీల్ చైర్ కొనుక్కోమన్నాడు. అందులో తిరుగుతూ ఇంటి పనంతా చక చకా చేసుకోమన్నాడు. అంతే ఒళ్ళు మండింది!... ఆ వెధవని ఒంగో పెట్టి చింత పరిగతో వీపు చీరేయాలన్నంత కోపం వచ్చిందంటే నమ్మండి!" అంది.


"అచ్చం ఇలాంటి థంబ్ నెయిల్ నేను కూడా, అంటే నువ్వు చెప్పిన లాంటిదే పొద్దున ఒకటి చూశాను. అదేవిటంటే, అందరిలోనూ మీ వయసు చిటికెలో తగ్గిపోవాలంటే... ఈ ఒక్కటి చేయండి చాలు... అని పెట్టాడు దరిద్రుడు. తీరా ఓపెన్ చేసి చూస్తే... ఆధార్ కార్డులో వయసు మార్పు గురించి చెప్పి చచ్చాడు...

మొన్న నేను చూసిన థంబ్ నెయిల్ అయితే మరీ దారుణం, మీరు మీ భార్యని చెప్పుచేతల్లో పెట్టుకోవాలనుకుంటున్నారా? అయితే ఈ వీడియో మీ కోసమే అని పెట్టాడు. సరే కదా అని ఆ వీడియో ఓపెన్ చేసి చూస్తే, అలాంటి భ్రమలు వీలైనంత త్వరగా విడిచిపెట్టాలి! సాధ్యం కాని వాటి కోసం వ్యర్థ ప్రయత్నాలు చేయకూడదు అని చెప్పి ముగించాడు. నాకు ఒళ్ళు అలా, ఇలా మండలేదంటే నమ్ము!" అని క్షణం నిట్టూర్చి...

"ఆ తంబ్ నెయిల్స్ తగలెయ్యా! ఇకనుండి అలాంటి థంబ్ నెయిల్స్ మాయలో పడ కూడదు!" అంటూ పళ్ళు కొరకుతూ మరీ చెప్పాడు.

దాంతో లక్ష్మమ్మకు నవ్వు ఆగక కూసింత గట్టిగానే నవ్వేసింది.

**థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్**




**హీరో త్యాగార్జున ఫోన్ సైలెంట్ లో పెట్టాడు... కారణం ఊహించలేరు!**

థంబ్ నెయిల్ తమాషాలు

థంబ్ నెయిల్ కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# ఇలా చేస్తే అలా! అలా చేస్తే ఇలా!!

పి. వి. రామశర్మ, 9490244344



"ఏమండీ!... పండగ రోజుల్లో ఈ కూరలు తింటే అర్థాంతరపు చావు ఛస్తార్ట!...ఒకవేళ చావు రాకపోయినా, సర్వదరిద్రాలూ పట్టుకుని, ఉన్న ఆస్తి హరించుకుపోయి, నానా రోగాలూ వస్తాయిట. అందుకని ఇవేవీ పండుగొస్తే వండను." అని భర్తకు "ఇవి తింటే ఛస్తారు" అని థంబ్ నెయిల్ ఉన్న ఓ వీడియో చూపించింది తాయారు.

పావుగంట సోది ఉన్న ఆ వీడియో, భార్య పట్ల ఉన్న భయవిరక్తులకు మౌనంగా చూసి, దీర్ఘంగా నిట్టూర్చాడు పాపం భర్తగారు పాపారావు. పండగనాడు ఇకపై చప్పిడికూడే అన్నమాట అని అనుకుంటూ.

"సర్లే! నీకెలా అయితే అలానే చెయ్! నే బయటికి వెళ్లొస్తా" అని ఇస్త్రీ బట్టలకోసం బీరువా తెరచి అందులోంచి వచ్చిన కంపుకు కడుపులో తిప్పినట్లై బీరువా మూసేస్తూ...

"ఈ బీరువా ఏమిటోయ్! ఇంత కంపు కొడుతోంది? ఏదో పేడ వాసన వస్తోందేమిటీ!?" అనడిగాడు తాయారుని.

థంబ్ నెయిల్ తమాషాలు

**ఆంధ్ర సి.ఎం ఆరోజు అంత మాట ఎందుకు అన్నారో ఇది చూస్తే తెలుస్తుంది!**


"అబ్బా! ఆ బీరువా ఎందుకు తీసారండీ! బయటున్న బట్టలు వేసుకుపోకా!? ఇంకొక్క రోజు ఆగితే పోయేదానికి ఈరోజే బీరువా తెరిచేశారు. ఏం దరిద్రం పట్టుకుంటుందో ఏమిటో!?" అని భర్తపై అరిచింది తాయారు.

"ఇప్పుడొస్తున్న ఈ కంపుకన్నా ఏం దరిద్రం పట్టుకుంటుందీ!?" ఈసారి కొంచెం ధైర్యం చేసి భార్యని నిలదీశాడు.

"మూడురోజులపాటు... ఆవుపేడని ఓ పేపర్లో పెట్టి దాన్ని బీరువాలో పట్టుచీరల మధ్య పెడ్తే, ఇంట్లో సిరి తాండవిస్తుందట. ఆ మూడురోజులూ బీరువా అస్సలు తెరవనే కూడదుట. తెరిస్తే అరిష్టంట! అఘోరామూర్తి వీడియో లింక్స్‌లో చెప్పారు... మొన్న పెట్టాను. ఇవాళ ఒక్కరోజు ఆగి రేపు బీరువా తెరిస్తే రేపటినుండి మనకెంత సిరిసంపదలు వచ్చుం డేవో!? ఇప్పుడేం అరిష్టం పట్టుకుంటుందో ఏమో!" అని తలపట్టుక్కూర్చుంది తాయారు.

"అఘోరించాడు! అలా చేస్తే, ఈ మూడు రోజులూ ఆ పేడవాసనతో పట్టుచీరలు, ఇంకా మిగిలిన బట్టలూ పేడకంపు కొడతాయి. పురుగులు పట్టినా పట్టేస్తాయి. అసలీపాటికి పట్టేసే ఉంటాయి. ఎలాగో తెరిచాగా! చూడనీ..." అంటూ ఆ పేడ పెట్టిన పట్టుచీర తీసి చూశాడు.

## థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్




పేడకంపుతోపాటూ, అతను భయపడినట్టే, పురుగులు విచ్చలవిడిగా పట్టుచీరని చుట్టు ముట్టి, ఓ పట్టుపట్టడంతో, చిరుగులు పట్టి పోయింది ఆ పట్టుచీర.

అది చూసి ఘొల్లుమంది తాయారు.

"అదిగో! నేచెప్పలే! మూడు రోజులకన్నా ముందు తెరిస్తే అరిష్టం అని... అందుకే బంగారం లాంటి పట్టుచీర అలా పురుగులు పట్టి పోయింది" అని ముక్కు చీదింది.

ఇదంతా పాపారావు నిర్వాకమే అన్నట్టు అతన్ని గుర్రుగా చూస్తూ.


ఇంక ఆవిడకి ఎలా చెప్పాలో అర్థం కాక తలపట్టుకు కూర్చున్నాడు పాపారావు.

ఆ తర్వాత ఆ అఘోరామూర్తి థంబ్ నెయిల్ వీడియోలు కొన్ని చూసి, వాటి క్రిందున్న కామెంట్స్ చూసాడు.

అతను పెట్టిన ప్రతీ పోస్ట్ కిందా అతన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా కామెంట్స్ ఉన్నాయి. అవి భార్యకు చూపించాడు.

"వాళ్లెదో వాళ్ళ యు ట్యూబ్ వీడియోల వ్యూస్ కోసం– "ఇలా చేస్తే అలా! అలాచేస్తే ఇలా!!" అని ఏవో పిచ్చిహెడ్డింగులు పెట్టి నీలాంటి అమాయకుల్ని ఆకర్షిస్తారు... అవి నిజంఅనుకుని మీలాంటివాళ్ళు ఆ పిచ్చి పనులు చేస్తారు. ఇప్పుడు నీకు సిరి పట్టుకో లేదు, సిరిలాంటి ఓ పట్టుచీర పోయింది. ఆ చీర అప్పట్లో పన్నెండువేలు పెట్టి కొన్నావు కదూ! ఇప్పుడు అది ఎందుకూ పనికిరాకుండా పోయింది. అర్థమైందా!" ఈసారి తాయారు ఏమన్నా అంటే తిరగుబాటుకి తయారై పోయాడు పాపారావు.

## థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్







**కృష్ణా నదిలో ఇక్కడ నీళ్ళు ఎర్రగా ఎందుకు ఉంటాయో తెలుసా?**

థంబ్ నెయిల్ తమాషాలు

**థంబ్ నెయిల్ కథల పోటీలో బహుమతి పొందిన కథ**

# తిండి కలిగితే కండ కలదోయ్

ఆదోని బాషా, 9440239828



"సార్... మీ తళతళ టూత్ పేస్ట్ కంపెనీలో ఏదైనా ఉద్యోగం దొరుకుతుందా? నేను ఏ పనైనా చెయ్యగలను. మీ కంపెనీలో ఏదైనా ఖాళీ ఉంటే చెప్పండి!" మేనేజర్‌ను అడిగాడు రాంబాబు.

"మా కంపెనీ తయారుచేసే టూత్‌పేస్ట్‌కి గిరాకీ లేక మేమే ఖాళీగా వున్నాం. ఇక నీకెక్కడ ఉద్యోగం ఇవ్వగలం?" చిరాగ్గా అన్నాడు మేనేజర్.

"మీ టూత్‌పేస్ట్‌కి గిరాకీ లేదంటున్నారు... నేను గిరాకీ పెంచుతాను. గిరాకీ పెరిగితేనే జీతం తీసుకుంటాను."

"పెద్ద పెద్ద సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కూడా గిరాకీ పెంచలేక పోయారు. ఎలాంటి అనుభవం లేని నువ్వేం చెయ్యగలవ్?"

"ఏ పుట్టలో ఏ పాముందో పుట్టలో చూస్తేనే తెలుస్తుంది సార్... నాకు అవకాశమిస్తే నా ఉద్యోగం కోసమైనా సేల్స్‌ను పెంచి చూపిస్తాను."

"నీకు నెల రోజులు టైమిస్తాను. మా ప్రోడక్ట్ సేల్స్ ను కొంచెమైనా పెంచి చూపించు. అప్పుడు నీకు ఉద్యోగం ఇస్తాను."

"నెల రోజులు ఎందుకు? ఒక్క రోజులో సేల్స్ పెంచి చూపిస్తాను. ఇప్పటికిప్పుడే ఒక వీడియో తయారు చేసి దానికొక థంబ్ నెయిల్ పెట్టి నా యూట్యూబ్ ఛానల్ లో పెడతాను. రేపు దాని రిజల్ట్ చూశాక మీకే తెలుస్తుంది!" ధీమాగా అన్నాడు రాంబాబు.

అన్నట్టుగానే అప్పటికప్పుడే ఒక థంబ్ నెయిల్‌తో వీడియో తయారు చేసి తన యూట్యూబ్ ఛానల్‌లో పెట్టాడు.

దాన్ని చూసిన మేనేజర్ ఆశ్చర్యపోయాడు.

ఆ థంబ్ నెయిల్, వీడియో ఇలా వున్నాయి.


"తిండి కలిగితే కండ కలదోయ్... తినండి జాలిగా.. నమలండి హాయిగా..." ఇదీ రాంబాబు పెట్టిన థంబ్‌నెయిల్.

దానిపై క్లిక్ చేయగానే వీడియో మొదలవుతుంది. వీడియోలో రాంబాబు ఇలా వ్యాఖ్యానించాడు.

థంబ్ నెయిల్ తమాషాలు

**నా టిఫిన్‌లో ఇది కచ్చితంగా ఎందుకు ఉంటుందో తెలిస్తే షాక్!**

**థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్**




"ప్రజలారా, తిండి కలిగితే కండ కలదని గురజాడ అప్పారావుగారు అన్నారు. కండ వున్నవాడే పని చెయ్యగలడు... మరోపక్క పదండి ముందుకు... పదండి తోసుకు... అన్నారు శ్రీశ్రీగారు. అలా ముందుకు వెళ్ళాలన్నా మనకు కండ కావాలి. కండ కావాలంటే తిండి కావాలి. తిండి కావాలంటే... ఏం కావాలి? డబ్బు కావాలి! కాని డబ్బు లేకపోయినా తిండి తినగలం. దొంగతనం చేసి తిండి తినవచ్చు. లేదా భిక్షాటన చేసి కూడా తిండి తినవచ్చు. కాని మన నోట్లో అవి లేకపోతే మాత్రం మనం తిండి తినలేం... అవే మిటో తెలుసా? మన దంతాలు! పక్కనే కనిపిస్తున్న వీడియో చూడండి. పళ్ళు ఊడిపోయిన ఆ ముసలమ్మ యాపిల్ పండును కొరికి తినాలని ఎంత ప్రయత్నిస్తున్నా తినలేకపోతోంది. దీన్ని బట్టి మనకు అర్థమయ్యేది ఏమంటే కేవలం డబ్బు ఉంటే తిండి తినలేం. నోట్లో పళ్ళు కూడా ఉండాలి. పళ్ళు ఉంటే తిండి ఎంత గట్టిగా వున్నా దాన్ని కొరకగలం, నమలగలం. రుచిని ఆస్వాదించగలం... తిండిని నమలకుండా మింగటం సాధ్యం కాదు. ఒక వేళ మింగినా ఆ తిండి సరిగ్గా జీర్ణం కాక కడుపునొప్పితో బాధ పడాల్సి వస్తుంది. కాబట్టి తిండిని నోట్లోనే సగం జీర్ణం చేసే పళ్ళను మనం అపురూపంగా చూసుకోవాలి. పళ్ళు వూడిపోకుండా కాపాడేది టూత్ పేస్ట్! అంతే కాదు, పళ్ళను తళ తళ మెరిసిపోయేలా చేసేది మన తళతళ టూత్ పేస్ట్. ఈ రోజే ఈ టూత్ పేస్ట్‌తో పళ్ళు రుద్దుకొని చూడండి. రోజుకు రెండుసార్లు! అనగా నిద్ర లేచిన తర్వాత, నిద్ర పోయే ముందు మా తళతళ టూత్‌పేస్ట్‌తో పళ్ళు తోముకుంటే మీరు జీవితాంతం పళ్ళు వూడిపోకుండా ఇష్టమైన తిండి తింటూ కండ కరగకుండా కాపాడుకోవచ్చు. కాబట్టి ఈ రోజే మా టూత్‌పేస్ట్‌ను కొని వాడి చూడండి. మీ అనుభవాన్ని కామెంట్ రూపంలో తెలియజేయండి."

✦✦✦

రాంబాబు యూట్యూబ్‌లో పెట్టిన ఈ వీడియో థంబ్ నెయిల్ చూసి ఆసక్తిగా చాలా మంది వీడియో ఓపెన్ చేసి చూశారు. మొదలు పదుల సంఖ్యలో వచ్చిన వ్యూస్ తర్వాత వందలు ఆ తర్వాత వేలల్లో వచ్చాయి. మరుసటి రోజు కల్లా లక్షల్లో వ్యూస్ వచ్చాయి. రకరకాల కామెంట్స్ కూడా వచ్చాయి.


గురజాడ, శ్రీశ్రీ వంటి ప్రముఖుల కవితల్ని లౌక్యంగా చెప్పిన తీరు చూసి చాలామంది రాంబాబును మెచ్చుకున్నారు.

మరుసటి రోజు తళతళ టూత్‌పేస్ట్ విక్రయాలు పెరుగుతున్నాయని వివిధ ప్రాంతాల ఏజెంట్ల నుంచి మేనేజర్‌కి ఫోన్లు రాసాగాయి. అతను రాంబాబును మెచ్చుకుంటూ "నువ్వు చెప్పినట్టే ఒక్క రోజులో మా సేల్స్ పెరిగాయి. కాని గురజాడ, శ్రీశ్రీ వంటి ప్రముఖుల ప్రస్తావన వల్ల తెలుగు రాష్ట్రాల్లో సేల్స్ పెరిగాయి. ఇతర రాష్ట్రాల మాటేమిటి?" అనడిగాడు.

"ప్రతి రాష్ట్రంలో ఆయా రాష్ట్రానికి చెందిన కొందరు ప్రముఖులు వుంటారు సార్. ఒక్కో రాష్ట్రాన్ని అధ్యయనం చేసి నేను మరిన్ని థంబ్ నెయిల్‌తో వీడియోలు తయారు చేస్తాను." ఆత్మ విశ్వాసంతో అన్నాడు రాంబాబు.

మేనేజర్ వెంటనే రాంబాబుకి తళతళ టూత్ పేస్ట్ కంపెనీకి పబ్లిసిటీ ఇంచార్జిగా ఉద్యోగం ఇచ్చేశాడు.

**థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్**




ఈ హీరోయిన్ చెప్పేది వింటే కన్నీళ్ళు ఆగవు!

థంబ్ నెయిల్ తమాషాలు

**థంబ్ నెయిల్ కథల పోటీలో బహుమతి పొందిన కథ**

దేశరాజు, 99486 80009

# ఈ ఐస్‌తో కిక్కే కిక్కు!



**ఈ ఐస్‌తో కిక్కే కిక్కు! - ఈ థంబ్ నెయిల్ చూడగానే అది ఐశ్వర్యారాయ్ గురించేమో అనుకున్నాడు. కానీ, ఎక్కడా ఆమె బొమ్మ కనిపించలేదు. ఒక పక్కన నాలుగైదు గ్లాసుల్లో విస్కీ, మరో పక్కన పాత బిల్డింగ్, దెయ్యం బొమ్మ ఉన్నాయి. ఆ థంబ్ నెయిల్ జాగ్రత్తగా పరిశీలిస్తే అది మందులో వేసుకునే ఐస్ గురించే అని అర్థమయ్యింది. ఓపెన్ చేశాడు.**

'హాయ్ గైస్... వెల్కమ్ టు మై ఛానల్. ఇవాళ మీకో ఇంట్రెస్టింగ్ విషయం చెప్పాలనుకుంటున్నా. చూశాక, మీరే షాక్ అవుతారు. ఈ వీడియో కేవలం మందు బాబుల కోసమే. ఒకవేళ మీకు అలవాటు లేకపోతే స్కిప్ చేసేయండి. లెట్స్ గో టు..' అని వాయిస్ వినిపిస్తుండగా, ఓ పెద్ద హైవే, దాని పక్కన వున్న ఓ పాత బిల్డింగ్ విజువల్స్ ప్లే అయ్యాయి. వీడియోలో వాయిస్ వినగానే, దాన్ని పాజ్‌లో పెట్టి లేచి వెళ్లి గ్లాసులో విస్కీ నింపుకుని, ఐస్ వేసుకుని వచ్చి మళ్లీ మొబైల్ ముందు కూర్చున్నాడు.

'చూశారు కదా ఫ్రెండ్స్!.. ఈ హైవే పక్కన వున్న బిల్డింగ్. ఇది భూత్ బంగ్లా అనుకున్నారా? కాదు. ఇదొక ప్రభుత్వ ఆసుపత్రి' అన్నాడు. విజువల్లో డార్క్ బ్లూ కలర్ మీద అక్కడక్కడ మిగిలిన తెల్లని అక్షరాలను పోల్చుకుంటే అలాగే అనిపించింది. ఇంతలో ఆ బిల్డింగ్ పక్కనున్న ఖాళీ స్థలంలో లారీలు వచ్చి ఆగుతున్నాయి.

ఐస్‌తో చల్లగా వున్న గ్లాస్ తీసుకుని, ఆసక్తిగా చూడసాగాడు.

'ఈ లారీలన్నీ ఇక్కడ ఎందుకు ఆగుతున్నాయో తెలుసా గైస్' అని వాయిస్ వస్తుండగా, లారీల్లోంచి దిగిన డ్రైవర్లు, క్లీనర్లు ఆ ఆసుపత్రి వరండా వెనుకవైపు చివర చేరారు. తర్వాత తమతో తెచ్చుకున్న బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాసులు బయట పెట్టారు. చిప్స్, మిక్చర్ ప్లాకెట్లు ఓపెన్ చేసుకుని మధ్యలోని పేపర్ మీద పోశారు. తర్వాత వాళ్లంతా గ్లాసులు నింపుకుని, నీళ్లు కలుపుకున్నారు.

ఆ దృశ్యాన్ని జూమ్ ఇన్, అవుట్ చేస్తూ.. 'చూశారు కదా, ఇక్కడ జరుగుతున్నది. ఇదంతా మామూలే అనుకుంటే మీరు గ్లాసులో కాలేసినట్టే... ఇక్కడే అసలు విషయం వుంది. మీరే చూడండి' అని చెప్పగానే,

**థంబ్ నెయిల్ తమాషాలు** — **హీరోయిన్ రష్మిక మంధన కన్నీళ్లు... అల్లు అర్జున్ రియాక్షన్ వైరల్!**

ఒక అడ్వర్టయిజ్మెంట్ మొదలైంది.

తన ఖాళీ గ్లాస్ నింపుకుని, ఐస్ వేసుకుని వచ్చాడు.

ఇంతలో మాసిపోయిన తెల్ల ప్యాంటూ, తెల్ల షర్టూ వేసుకున్న కాంపౌండర్ ఒకడు, కుంటు కుంటూ వచ్చి వాళ్ల ముందు ఒక ప్లాస్టిక్ డబ్బా పెట్టాడు. అందులోంచి ఐస్‌ను తీసుకుని వాళ్లు గ్లాసుల్లో వేసుకుని, తాగడం మొదలు పెట్టారు.

'చూశారు కదా! వాళ్లు ఆ ఐస్‌ను ఎంత బాగా ఎంజాయ్ చేస్తున్నారో... ఈ ఐస్ వేసు కుంటే కిక్కు బాగా ఎక్కుతుందని... వాళ్ల నమ్మకం.

హైవే మీద మామూలుగా ఎక్కడా ఐస్ బయట దొరకదు. బార్లకి వెళ్లే అంత టైమ్, లగ్జరీ వీళ్లకి వుండదు.


అందుకే వీళ్లంతా ఇలా ఇక్కడ ఎంజాయ్ చేస్తున్నారు. మరి ఇక్కడకు ఐస్ ఎలా వచ్చిందో తెలుసుకోవాలి అంటే... డోంట్ స్కిప్ ద వీడియో' అని... వాళ్లు తాగి తూలుతున్న విజువల్స్ మీద 'మందుబాబులం మేం మందు బాబులం' అనే పాట ప్లే చేశాడు.

అప్పటికే వీడియో స్కిప్ చేద్దామనుకుని, 'వద్దన్నాడు కదా' అని ఆగిపోయి, మళ్లీ గ్లాసు నింపుకుని, ఐస్ వేసుకుని వచ్చాడు.

'ఇంతకీ ఈ ఐస్ ఎక్కడ్నుంచి వస్తోందో వాళ్లకు తెలీదు. ఎండలు వాచిపోతున్న టైమ్‌లో చల్లగా దిగిందా, లేదా అనేదే వారికి ముఖ్యం.

మరి, మీరు తెలుసుకోవాలని అనుకుంటు


## థంబ్ నెయిల్ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్




న్నారా? ఫాలో మీ' అంటూ కెమెరాను ఇసుక, దుమ్ము నిండి, పెచ్చులూడిపోయిన గోడలతో వున్న కారిడార్ నుంచి ఓ గది దగ్గరకు తీసుకు వెళ్లి ఆపాడు.

'చూస్తున్నారు కదా ఫ్రెండ్స్! ఇది ఏ గదో తెలుసుకోవాలని వుంది కదా? మరి లోపలకు వెళ్దామా?' అంటూ కెమెరాను లోపలకు తీసు కెళ్లాడు.

పెయింట్ వూడిపోయి... తుప్పు పట్టిన ఇనుప స్ట్రచర్స్, అక్కడక్కడ పగిలిపోయి ఇటు కలు బయటకు కనిపిస్తున్న గోడ, దుమ్మూ ధూళి కొట్టుకుపోయి వేళ్లాడుతున్న ఓ కర్టెన్ కనిపించాయి.




ఆసక్తి పెరిగింది. ఈ గదికీ ఐస్‌కీ ఏమిటి సంబంధం? అనుకున్నాడు. సరిగ్గా అప్పుడే యూ ట్యూబర్ కూడా అదే మాట అన్నాడు.

'ఇక్కడ వరకూ చూసినా మీకు అర్థం కాలేదా? అయితే, మీరు కేర్ఫుల్‌గా వీడియో చూడలేదన్న మాట. మరోసారి చూడండి' అన్నాడు.

అతడు ముందుకు వంగుని... మొబైల్ జాగ్రత్తగా గమనించసాగాడు. కారిడార్ దగ్గర నుంచి మళ్లీ మొదలైన వీడియో విజువల్స్ వర్మ సినిమాలోలా పరుగెడుతున్నాయి. అడ్డ దిడ్డంగా వెళ్తున్న విజువల్స్‌లో ఓ దగ్గర నీలం రంగులో, సగం చెరిగిపోయిన మార్చురీ అని ఇంగ్లీషులో, శవాల గది అని తెలుగులో రాసి వుండటం కనిపించింది.

అతడు నిజంగానే షాక్ అయ్యాడు.

తన ముందున్న గ్లాసులో సగం కరికి తేలు తున్న ఐస్ వెక్కిరించింది. కిక్కు కాదు, కక్కు వచ్చినట్టనిపింది.

మీరు కనిపెట్టేశారా?... అయితే, ఏం తెలుసుకున్నారో కామెంట్ చేయండి. డోంట్ రివీల్ ద సీక్రెట్ టు ఎనీ బడీ. అర్థంకాకపోతే మరోసారి చూడండి' అంటూ యూట్యూబర్ వీడియో ముగించాడు.

మరి మీకు అర్థమైందా?

ఈ ఒక్క చిట్కా తో 36 గంటల్లో మార్పు... డాక్టర్లు కూడా షాక్!

థంబ్ నెయిల్ తమాషాలు

థంబ్ నెయిల్ కథల పోటీలో
బహుమతి పొందిన కథ

డాక్టర్ ఎమ్. సుగుణరావు, 9393129945

# అపార్థ శారదీయం అను బొటనవేలు భాగోతం!



సుబ్బారావు పదవీవిరమణ చేశాడు.

**'ఐ యామ్ రిటైర్డ్ బట్ నాట్ టైర్డ్' అనేది అతని పాలసీ.**

**ఖాళీగా ఉంటే ఎమోషనల్‌గా డౌన్ అయి ఛార్జింగ్ లేని సెల్‌ఫోన్‌లా స్తబ్దుగా అయిపోతాననే భయం పట్టుకుంది. అందుకోసం సోషల్ మీడియాలో చురుగ్గా అయిపోయాడు.**

**ఆ క్రమంలో యూట్యూబ్‌లో వీడియోలు అప్‌లోడ్ చేస్తే కీర్తి, కనకం రెండూ వస్తాయనీ ఆశ కలిగింది సుబ్బారావుకు.**

దాంతో తను యూట్యూబర్‌గా మారిపోవడానికి కంకణం కట్టుకున్నాడు... దానికోసం ప్రత్యేకంగా చేతికి వెండి కడియం కూడా చేయించుకున్నాడు. యూట్యూబ్‌లో వీడియోలు ఎలా పెట్టాలి?... ప్రేక్షకులకు ఆసక్తి కలిగించేలా బొటనవేలు భాగోతం అంటే థంబ్ నెయిల్ ఎలా పెడితే లైక్‌లు, సబ్‌స్క్రైబ్‌లు ఎలా పెరుగుతాయి? వీటి మీద బాగా అవగాహన వచ్చింది.

ఈలోగా భార్య శారద, కూతురు పురుడు కోసం అమెరికా వెళ్లింది.

అంతే... ఇక చెలరేగిపోయాడు సుబ్బారావు. అతని జీవితం మూడు లైకులు, ఆరు సబ్‌స్క్రైబులుగా గడిచిపోయింది. ఈలోగా భార్య శారద అమెరికా నుంచి ఇంటికి చేరుకుంది. వచ్చీరాగానే భద్రకాళి అవతారమెత్తింది. 'ఎవరా కీర్తి, కనకాలు? ఏమా కథ?' అంది.

ఆ మాటలకు పెద్దపెట్టున నవ్వాడు సుబ్బారావు.

అతని నవ్వు చూసి ఆమెకింకా కోపం నషాళానికి అంటుకుంది.

"నేను అమెరికా వెళ్లిన తర్వాత ఎప్పుడూ ఆన్‌లోనే ఉంటున్నారట. తాగి తందనాలాడుతున్నారా?" అంది కోపంగా.

దానికి ముసిముసి నవ్వులు నవ్వాడు గానీ నోరు విప్పలేదు. ఆమె కోప్పడుతూ, "మీరు చిన్నిల్లు సెటప్ చేసుకున్నారట!.. ఆ చిన్నింటి భామ షడ్రశోపేతంగా విందు భోజనం అందిస్తోందా?" అంది, గట్టిగా కేకలు పెడుతూ.

థంబ్ నెయిల్ తమాషాలు

పనస పండు లోపల ఫోన్ ! చూడడానికి తండోప తండాలుగా జనాలు!

దానికీ అతడి నుంచి నవ్వే సమాధానం. తాను ఏమడిగినా నవ్వుతోన్న భర్తను చూసి ఆమె కోపం పట్టలేక అతడి జుత్తు పట్టుకుని–

"మీకు రెండుసార్ల పెళ్లయిందా?" అంది పళ్లు నూరుతూ.

దానికీ అతను పళ్లికిలించాడు తప్ప సమాధానం లేదు. అంతవరకు నోరు పారేసుకున్న ఆమె అతడి మౌనాన్ని భరించలేక చెయ్యి పారేసుకుంది. అతడి వీపుమీద దబీదబీమని బాదింది.

'బాగుంది... అపార్థ శారదీయం... అర్ధాంగి ముష్టిఘాతం'. 'ఈ క్యాప్షన్‌తో థంబ్‌నెయిల్ పెడతా... లక్ష లైకులు కొడతా!' అన్నాడు ఆమె వైపు కన్ను కొట్టి.

తను తిట్టినా, కొట్టినా నవ్వుతోన్న భర్తను చూసి "ఏమైంది, మీకు మెంటలా?" అంది.

"యూట్యూబ్‌లో నా వీడియోల థంబ్‌నెయిల్స్ చూసి అపార్థం చేసుకున్నావా శారదా!... ఓ అపార్థ శారదా? కీర్తి, కనకం అంటే నిజంగానే కీర్తి ప్రతిష్టలు, లక్ష్మీ కటాక్షం. ఇవి రావాలంటే యూట్యూబ్‌లో వీడియోలు చేయాలి. అదొక థంబ్‌నెయిల్. ఇక నేను 'ఆన్‌లైన్‌లోనే ఆనందం వెతుక్కుంటున్నాను' అనే థంబ్‌నెయిల్‌లో అప్పుతచ్చుల వల్ల 'ఆన్'లో ఉంటున్నానని తప్పుగా పడింది. నేను తాగి తందనాలాడుతున్నానని నువ్వు అపార్థం చేసుకున్నావు. అలాగే చిన్నిల్లు అనేది హోటల్ పేరు. నువ్వు లేని రోజులన్నీ ఆ పేరున్న హోటల్‌లో భోం చేసాను. అలా చేసిన వీడియో తాలూక థంబ్‌నెయిల్ చూసి నువ్వు కారాలూ, మిరియాలూ నూరుతున్నావు. ఇక నాకు రెండు పెళ్లిళ్లయ్యాయంటే... మా అమ్మానాన్నలు నీతో చేసిన పెళ్లి, త్వరలో పోలీసువారు చేయబోయే పెళ్లి!" అన్నాడు ముసిముసిగా నవ్వుతూ.

ఇంతలో బైట తలుపు చప్పుడు వినబడింది. తలుపు తీసేసరికి పోలీస్ ఇన్‌స్పెక్టర్. వెనక కానిస్టేబుల్.

"ఏంటి మాస్టారు... రిటైర్ అయ్యాక ఖాళీ ఉందని రెండు పీకలు కోసి, రెండు కాళ్లు విరిచారా?" అన్నాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్. అతడి డ్రెస్ మీద నేమ్‌ప్లేట్ చూసి "మీ పేరు సారథి. అందుకే మా ఆవిడ శారదలాగా మీరు కూడా అపార్థం చేసుకున్నారు... నేను కోసింది కోడి తల, విరిచింది కోడి కాళ్లు. ఇంటికొచ్చిన స్నేహితులకు పార్టీ ఇవ్వడం కోసం చికెన్ కోసినప్పుడు పెట్టిన యూట్యూబ్ థంబ్‌నెయిల్ అది!" అన్నాడు నవ్వుతూ.


"మీ ఆయనకు మెంటల్ అనుకుంటానమ్మా! డాక్టర్‌కి చూపించండి. పోలీస్‌స్టేషన్‌లో పెళ్లి చేద్దామను కున్నాం. మొత్తానికి మీవారికి పిచ్చి అని అర్థమైంది!" అంటూ పోలీస్‌ఇన్‌స్పెక్టర్ వెనుతిరిగాడు.


"పిచ్చి తలకెక్కి, ఎవడో మీలాంటి వాడు తలకి రోకలి చుట్టమన్నాడట." అంది శారద, భర్త వంక జాలిగా చూసి.


"సూపర్... నువ్వేసిన థంబ్‌నెయిల్ చాలా బాగుంది" అన్నాడు సుబ్బారావు.

భర్త వంక వెర్రిగా చూస్తూ ఉండిపోయింది శారద.

# వన భోజనం వినోదం




మా ఫ్రిజ్ లో పాలు ఎందుకు ఆకుపచ్చగా మారాయో తెలుసా? నిజం చెబుతున్నాను!

థంబ్ నెయిల్ తమాషాలు

థంబ్ నెయిల్ కథల పోటీలో
బహుమతి పొందిన కథ

మచ్చ విజేందర్, 9963863751

# ఇది తిన్నారంటే షుగర్ వ్యాధి క్షణాల్లో మటుమాయం.




**మా పక్కింటి పత్తిగింజల పానకమ్మగారు వంటల రచయిత్రి. కలం పేరు చాదస్తం. ఈమె అనేక రకాల వంటకాల గురించి రాసి దిన, వార పత్రికలకు ముద్రణ కోసం పంపించేది. కానీ ఏ పత్రిక వాళ్లు కూడా ఈమె రచనలను ఇంతవరకు ప్రచురించలేదు. దానికి కారణం చదివిన వాళ్లు ఇంతవరకు కోలుకోవడంలేదట. కొందరైతే కోమాలోకి వెళ్లి అట్నుంచి అటే పైకి వెళ్ళిన దాఖలాలు కూడా ఉన్నాయట పాపం.**

సెల్ ఫోన్లు వచ్చినప్పటి నుండి ఆన్లైన్ పుణ్యమాని అనేక యాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అలాంటి వేదికే 'కోతిమూక' యాపు. ఇంకేముందీ రచయితలందరికీ పండగే పండగ. ఏది పడితే అది రాయడం యాపులో ప్రచురించడం.

ఈ మధ్య మా పక్కింటి పానకమ్మ గారు కూడా "కోతిమూక" యాపులో చేరిపోయింది. ఇక కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్లు అప్పటి నుండి రాత్రి పగలు అనే తేడాలేకుండా రాస్తూనే ఉన్నది.

'కోతిమూక' యాపులో 'వంటా-తంటా' విభాగంలో కొత్త కొత్త వంటల గురించి ధారావాహికలు రాస్తూ సబ్స్క్రైబర్లందరికీ పోస్టుల రూపంలో పొట్లం కట్టి మరీ వేడివేడిగా పార్సిల్ పంపిస్తుంటుంది. పాఠకులందరూ వాటిని పతి దేవుళ్ళ మీద ప్రయోగించి ప్రాణాల మీదకు తీసుకొస్తుంటారు. తిన్న వాళ్ళు అరిగించుకోలేక ఆహా ఓహో అంటూ కామెంటల్‌తో తెగ కడిగేస్తుంటారు. కాదు కాదు పొగిడేస్తుంటారు. అదన్నమాట సంగతి.

✦✦✦

"ఏమోయ్ పానకమ్మ వదినా! రేపటి 'వంటా తంటా' ధారావాహికలో ఏం వంట గురించి రాస్తున్నావేమిటి నా ఎర్రిమాలోకం." అనుకుంటూ తీరిగ్గా వచ్చి పానకమ్మ గారి ఇంటి ముందున్న వేపచెట్టు

థంబ్ నెయిల్ తమాషాలు

ఈ మూడు పాటించడం వల్లే శివశంకరవరప్రసాద్, చిరంజీవి అయ్యాడు!

కింద కుర్చీలో కూర్చుంటూ అడిగింది ఎదురింటి ఏడుజానల చింపులమ్మ గారు.

చింపులమ్మ గారి మాటలు వినగానే పనులన్నీ పక్కనబెట్టి ఇంట్లోంచి బయటకు వస్తూ...

"ఆ... ఏముందీ నా చాదస్తం. మా చాదస్తపు పాఠకులకు ఏ వంట గురించి రాసినా లొట్టలేసుకుంటూ చదివేస్తుంటారు. నిన్నేమో కాకరకాయ జిలేబి. మొన్నేమో ఆలుగడ్డ నిల్వ పచ్చడి. అంతకు ముందు వెల్లుల్లి బజ్జీలు, చికెన్ కా మీటా, చింతగింజల పాయసం, మెంతుల ఉప్మా, తుంగగడ్డల పులుసు, గోరింటాకు చట్నీ, పీతల బొబ్బట్లు. అబ్బో... ఇలా ఎన్నని చెప్పను వదినా... ఏది రాసినా చేసుకుని తినేస్తుంటారు చాదస్తపు మొహాలు." అంటూ తను సాధించిన ఘనవిజయాల గురించి ఎంతో గొప్పగా చెప్తూ, వచ్చి ఇంకో కుర్చీలో కూర్చున్నది పానకమ్మగారు.

"భవిష్యత్తు గురించి చెప్పమంటే భూతకాలం చెప్తావేమిటీ..." అడిగింది చింపులమ్మ.


"తినబోతూ రుచి అడగటం దేనికీ? రేపు ఎలాగూ చదివేదేగా!" అన్నది పానకమ్మ గారు.

ఇక ఆ విషయం వదిలేసి ఇద్దరూ మాటల్లో మునిగిపోయారు.

✦✦✦

"ఇది తిన్నారంటే షుగర్ వ్యాధి క్షణాల్లో మటుమాయం." మరునాడు కోతి మూక యాప్ ఓపెన్ చేయగానే చింపులమ్మ దృష్టిని ఆకర్షించిన మెసేజ్ అది. అసలే తన భర్తకు షుగర్ వ్యాధి. అది చూడగానే ఇదేదో కొత్తగా ఉందే అనుకుంటూ ఆతృతగా ఓపెన్ చేసి చదవడం మొదలుపెట్టింది.

ఈనాటి 'వంటా – తంటా' ధారావాహికలో భాగంగా 'కలబంద కలకండ' గురించి తెలుసుకుందాం... "ఆ... ఏముందీ నా చాదస్తం. ముందుగా పెరటిలో ఏపుగా పెరిగి, బాగా ముదిరిన మందపాటి నాలుగు కలబంద కాడలను తెచ్చుకోవాలి... వాటిపైన ఉన్న మురికి పోవడానికి ఫినాయిల్లో వేసి బాగా కడగాలి... ఒక చాకుతో పైన తొక్క తీసివేసి లోపల ఉన్న గుజ్జును స్పూన్ సహాయంతో




తీసి ఒక గిన్నెలో వేసుకోవాలి. దానిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. స్టవ్ మీద ప్యాన్ పెట్టుకుని ఒక లీటరు అడవి గేదె పాలను పోసి బాగా మరిగించాలి. పాలు మరుగుతుండగానే అందులో రెండు స్పూన్ల అల్లం వెల్లుల్లి పేస్టు, ఒక స్పూను ఆవాలు, ఒక స్పూను మెంతులు వేసి బాగా కలపాలి. పక్క పొయ్యి మీద మరో గిన్నె పెట్టుకొని అందులో పావుకిలో ఉప్పు తీసుకుని కొన్ని నీళ్లు పోసి తీగపాకం వచ్చేవరకు మరిగించాలి. (ఇక్కడ నేను ఉప్పునే ఎందుకు తీసుకున్నానంటే... ఈ వంటకం తయారు చేస్తున్నదే షుగర్‌ను తగ్గించడానికి.) ఆ పాకంలోనే మరిగించిన పాలను, కలబంద గుజ్జును వేసి చిక్కబడే వరకు కలపాలి. ఫ్లేవర్ కోసం కొద్దిగా కాకరకాయ జ్యూసును పైపెచ్చుగా అలా అలా చిలకరించుకొని దింపి చల్లారిన తర్వాత ముక్కలుగా కట్ చేసుకుని తింటే ఉంటుంది... నా సామి రంగా... ఆహా పట్టపగలే చుక్కలు కనిపిస్తాయనుకోండి. అంత టేస్టీగా ఉంటుంది మరి.

అంతేకాకుండా ఇందులోని కలబందా కాకరకాయల చేదు షుగర్ లెవెల్స్‌ను ఇట్టే తగ్గించేస్తుంది. కలబంద కలకండా మజాకా." అంటూ నోట్లో నీళ్ళూరేలాగా వివరంగా రాసింది పానకమ్మగారు.

ఈ వంటకం గురించి చదివాక మీరు కూడా మీ ఇంట్లో తయారు చేసుకుని మీ ఇంట్లోని షుగర్ వ్యాధిగ్రస్తులను ఆశ్చర్యపరుస్తారని ఆశిస్తున్నాను. అలాగే మీ అభిమాన వంటల రచయిత్రి అయిన ఈ పానకమ్మ గారి రచనకు మంచి రేటింగ్స్ ఇచ్చి, లైకులతో సత్కరించి, కామెంట్లతో మెంటల్ లేపగలరని మనవి. అంటూ రచనను ముగించింది పానకమ్మగారు.

అది చదివిన చింపులమ్మ గారు–"ఓసి నీ ఎర్రిమాలోకం పాడుగానూ... అంతేనా చాలా సింపుల్గా ఉందే... అయితే నేను కూడా వెంటనే మా ఎర్రిమాలోకానికి చేసి పెడతాను. ఎప్పుడూ ఆ దిక్కుమాలిన కుట్లు అల్లికలేనా ఏదైనా వెరైటీ వంటకం చేయవచ్చు కదా అని గొడవ పెడుతుంటాడు. ఇంకోసారి ఏదైనా చేయమని అడగాలంటే బెంబేలెత్తిపోవాలి. అలా చేస్తాను చూడు. లేకపోతే ఈ చాదస్తపు మగవాళ్ళు మా మాట అస్సలు వినరు. మేమేమైనా వంటలు రానివాళ్ళమా ఏమిటి నా ఎర్రిమాలోకం. ఏ వెరైటీ అంటే ఆ వెరైటీని ఇలా చదివి అలా చిటికెలో చేసి పారేస్తామంతే. ఈ మగవాళ్ళకి మా తడాఖా ఏమిటో చూపించాలి. మా ఎర్రిమాలోకానికి నా విశ్వరూపం చూపిస్తాను ఈరోజు." అనుకుంటూ...

ఒక కొత్త వంటకాన్ని గురించి నేర్చుకున్నానన్న అహంకారంతో కూడిన గర్వాన్ని ప్రదర్శిస్తూ వంటిట్లోకి నడిచింది చింపులమ్మ గారు.

**ఈ చిన్న ట్రిక్ తో లక్షలు సంపాదించవచ్చు! మీరూ ట్రై చేయండి!!**

థంబ్ నెయిల్ తమాషాలు

థంబ్ నెయిల్ కథల పోటీలో
బహుమతి పొందిన కథ

ఉయ్యూరు అనసూయ, 9550506829

# ఈ చీర కట్టుతో ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే!



"ఈ చీర కట్టుతో ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే" ఎదో వీడియో చూద్దామని యూట్యూబ్ ఓపెన్ చేసిన కామేష్ ఈ అక్షరాలు చదివి ఓ నిమిషం ఆగాడు. ఓ అందమైన అమ్మాయి లంగా, జాకెట్ మాత్రం ధరించి తన ఎత్తైన ఎద సంపదని 70 ఎమ్ ఎమ్ లో చూపిస్తూ చేతిలో పైటని భుజాల మీద వేసుకోబోతూవున్న ఫోటో థంబ్ నెయిల్‌గా చూసి...

'వార్నీ!!.. చీర కట్టుకోవడం కూడా చూపాలా కలికాలం కాకపోతే...' అనుకుంటూ దాన్ని పక్కకి తోసేయబోయాడు. కానీ ఆ అమ్మాయి బొమ్మని చూసి ఓ క్షణం ఆగి అసలు ఎలా కట్టి చూపిస్తుందో చూద్దాం అని ప్లే బటన్ నొక్కాడు.

"హాయ్ ఫ్రెండ్స్!"

ఫోటోలో వున్న అమ్మాయి కాకుండా వేరే అమ్మాయి ప్రత్యక్షం అయ్యి చెప్తుంది.."మనం పుట్టేప్పుడు ఏ డ్రెస్ వేసుకున్నా... ఫంక్షన్స్‌కి వెళ్ళేప్పుడు తప్పకుండా మన సాంప్రదాయాన్ని ఫాలో అవుతే బావుం టుంది కదా!" చెప్పుకుపోతోంది ఆ అమ్మాయి.

'అవును కదా!' అనుకున్నాడు.

"అలా వెళ్లే చోటికి అందంగా క్షణాల్లో చీర కట్టుకుని వెళ్ళటం ఎలాగో నేను మీకు నేర్పిస్తాను వీడియో స్కిప్ చేయకుండా చూడండి".

'ఓకే...ఓకే... అలాగే త్వరగా కానీయ్!' అనుకుంటా వీడియో టైమ్ ఎంత ఉందో చూసాడు. మూడు నిమిషాలు. పర్లేదులే మూడు నిమిషాలేగా అనుకుని కనుగుడ్లు పెద్దవి చేసి విప్పార్చుకుని చూడటం మొదలుపెట్టాడు.

ఆ అమ్మాయి థంబ్ నెయిల్‌లో వున్నట్లు వట్టి లంగా, జాకెట్ వేసుకోలా... పద్ధతిగా చీర కట్టుకునే వుంది. ఆమె ఓ ఎర్రని చీరకి ఆకు పచ్చరంగు బోర్డర్ డిజైన్ వున్న చీరనొకదాన్ని తీసి...

"చూడండి ఫ్రెండ్స్! మనం ఏ చీరని అయితే కట్టుకోవాలి అనుకుంటామో దానిని ముందుగా ఇలా ఓసారి బుజాల మీద వేసుకుని మనకి ఎక్కడ వరకూ పమిట వుండాలో ఓ సారి చెక్ చేసుకుని... ఇప్పుడు

థంబ్ నెయిల్ తమాషాలు

కష్టపడకుండా ఒక్క దెబ్బతో కొబ్బరికాయ కొట్టే విధానం ఇదే!

ఇలా ఏదైనా సాఫీగా వున్న బెంచి మీదనో, మంచం మీదనో వుంచి ఇలా ఐదారు స్టెప్స్‌గా చీరను మడుచుకుని అవి చెదిరిపోకుండా పిన్ పెట్టుకోవాలి. మంచంపై వేసి పైట భుజాల మీద ఎక్కడ వేస్తామో అక్కడ ఐదారు కుచ్చిళ్ళు పోసి పిన్ పెడుతూ వివరిస్తుంది.


చీర ఇంకో భాగాన్ని తెచ్చి తన నడుముకి చుట్టుకుని ఇలా సెట్ చేసుకున్న చీరను ఎలా వంటికి చుట్టుకోవాలో లైవ్లో చూపిస్తా మీరు మాత్రం ఎక్కడా స్కిప్ చేయకుండా చూస్తూ ఉండండి అంది మళ్ళీ.

ఓకే.. ఓకే మనసులో అనుకుంటూ గుటకలు మింగాడు... కామేష్ తనకి తెలియకుండానే. వంటి మీద చీర తీసేసి ఇది కడుతుంది కాబోలు.

ఈ చీర చూశారా?... పట్టుకుంటే జారిపోయేంత మెత్తగా ఉంది. ఎరుపు, పచ్చ కాంబినేషన్ లో అదిరి పోయింది కదా! నాకే కాదు ఎలాంటి వారికైనా బాగా నప్పుతుంది ఈ కాంబినేషన్.

'అబ్బా! సర్లే తల్లి త్వరగా కట్టుకో...'

నేను ఏ ఫంక్షన్‌కి వెళ్ళినా నేను చీర అందంగా కట్టుకుంటానని అందరూ "ఎక్కడ నేర్చుకున్నారు? అలా కట్టుకోవడం.. మాకు నేర్పండి" అని అడుగుతూ వుంటారు. అందుకే అందరికి ఉపయోగపడుతుందని నేను మీకు చూపిస్తున్నా.




నాలుగు గోడల మధ్య కట్టుకొనే చీర ఇలా బాహాటంగా చూపిస్తానంటోంది అదెలాగో చూడాలనే యాంగ్జయిటీతో సొల్లు కారింది తనికి.

నేనెప్పుడూ నా చీరల్ని నేనే వాష్ చేసుకుని, గంజి పెట్టి ఇస్త్రీ చేసుకుంటాను... అందుకే చీరకి ఈ మెరుపు. మీకీసారి చీరలకి ఎలా గంజి పెట్టి ఐరన్ చేయాలో వీడియో చేసి చూపిస్తా.

'వోసి..నీ..ఇక సోది ఆపి చీర కట్టుకో...' సొల్లు తుడుచుకుంటూ అనుకున్నాడు.

'ఏంటి.. ఎంతసేపు ఇలా చెప్తావ్... ఇంకా కట్టుకోవడం చూపించడం లేదు...' అనుకుంటున్నారా..?"

'హా...అవునవును!' స్పీడ్‌గా ఊపాడు బుర్ర.


ఆడవాళ్ళూ మీరు సరే.. మగాళ్ళు మీలో ఎంతమంది ఇలాంటి వీడియోలు చూస్తున్నార్రా? పిచ్చి బుడంకాయల్లారా! అది తెలుసుకోటానికే ఆ థంబ్ నెయిల్ పెట్టా. ఆడాళ్ళు చూసే వీడియోలతో మీకేం పనిరా?... అసలు ఈ రోజుల్లో చీర కట్టే ఆడోళ్ళేదున్నారహే నేర్చుకోటాని? మీ పిచ్చి కాకపోతే? చూసారా! ఇక్కడ ఐదులక్షల పైనే వ్యూస్ వచ్చి వుంటాయే!.. లైక్ కూడా ఇచ్చేసారు కదా! ఇక చాల్లే పోయి పని చూసుకోండి...

అమ్మాయిలూ! ఈ వీడియో ఎందుకు పెట్టానో మీకర్థమైందనుకుంటా..." నవ్వుతూ బై బై చెప్పింది.

గతుక్కుమన్నాడు. ఇదో తింగిరి బుచ్చిలా వుంది. ఒసేవ్!..నా మానాన నేను వీడియో చూస్తుంటే ఓ పిచ్చి థంబ్ నెయిల్ పెట్టి చూడమని ప్రోత్సహించింది నీవు కాదూ' కామెంట్ సెక్షన్‌కి వెళ్లి బాగా తిడదాం అనుకున్నాడు.

కామెంట్స్ రిస్ట్రిక్టెడ్ మోడ్‌లో వుందని తెల్సి పళ్ళు పటపట నూరుకున్నాడు.

నాకు సంబంధం లేని సబ్జెక్ట్ అని తెల్సి కూడా వీడియో ఓపెన్ చేయటం నాది బుద్ధి తక్కువని టపీ టపీమని బుగ్గలపై బాదుకున్నాడు.




ఒక్క ట్రిక్ తో నెలకు రెండు లీటర్ల పెట్రోల్ ఇలా ఆదా చేసుకోండి!

థంబ్ నెయిల్ తమాషాలు

థంబ్ నెయిల్ కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# కాలు తాకితే కనకవర్షం!

తెలికిచెర్ల విజయలక్ష్మి, 9391421243



**యూట్యూబ్ ఆన్ చేసిన చమేలీకన్ను 'కాలు తాకితే కనకవర్షం!' అనే అక్షరాలపై పడటంతో ఆసక్తిగా ఆ వీడియోని పూర్తిగా చూసింది.**

**స్నేహితురాలు మంజరికి ఫోన్ చేసి...**

**"మీ ఊర్లో మురుక్కు మని అనే దేవత వెలసిందిట. ఆవిడ వేరే దేశస్తురాలై వుండచ్చు అని... ఎప్పుడు, ఎలా వచ్చిందో ఎవరికీ తెలియదనే విషయం కామెంట్ బాక్స్‌లో చూసాను.**

ఆమె ఊగుతూ తూగుతూ భక్తులను కాలితో తొక్కుతూ కన్నీళ్ళు కార్చుతోంది. ఆవిడ కార్చే కన్నీళ్ళతో భక్తుల కష్టాలు దూరం అవుతాయట. ఆవిడ కంటి నుంచి రాలే కన్నీటి చుక్క కోసం భక్తులు బారులు తీరి వున్నారు. ఆమె వద్దకు వెళితే ఎలాంటి కష్టాలైనా తీరుతాయని వీడియోలో చూసాను. రేపు మా వారిని తీసుకుని వస్తాను. ఆ మురుక్కు మాత దర్శనానికి అందరం కలసి వెళదాము. మీ భార్యా భర్తలు ఇరువురూ తయ్యారుగా ఉండండి!" అంది చమేలీ.

"నాకు ఇలాంటి బాబాల మీద అస్సలు నమ్మకం లేదు... నేను రాను! నువ్వు వెళ్ళు, నన్ను వదిలెయ్యి!" అంటున్న భర్త చమన్‌ను మంచి మాటలతో ఒప్పించింది మంజరి.

అమ్మవారి గుడారానికి చేరుకున్నారు నలుగురూ. కిక్కిరిసిన జన సందోహం. మత్తు గొలిపే అగరొత్తులు వాసన నడుమ... "అమ్మా! మురుక్కు...! తల్లీ మురుక్కు...! అనే కేకలతో మారు మోగుతోంది ఆ ప్రదేశం. ఒకరి తరువాత ఒకరు వెళ్ళి మురుక్కు దేవతను దర్శించుకుని వస్తున్నారు. ఎవర్నైతే కాలితో తొక్కిందో వాళ్ళు సంతోషంగా బయటకు వస్తున్నారు. గుడారం లోపలకు చమన్‌ని పంపించింది మంజరి. కళ్ళు మూసుకుని కూర్చున్న మురుక్కు మాతను చూస్తున్న చమన్ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవి అయ్యాయి.

'పదేళ్ళ క్రితం, ప్రేమించానంటూ వెంటపడింది. కులం గోత్రం తెలియదని తల్లి వారిస్తుంటే, వినకుండా పెళ్ళి చేసుకున్నాను. నెల రోజులు కాపరం చేసి... పాతిక తులాల తల్లి బంగారం పట్టుకుని పారిపోయింది. ఇక పెళ్ళికి పనికి రానని అర్ధమైందేమో ఈ కిలాడీకి. ఇప్పుడీ అమ్మవారి అవతారం ఎత్తింది! నా జీవితాన్ని ముందే తొక్కేసింది. ఇప్పుడు ఈ అవతారంలో ఎంతమందిని తొక్కుతుందో... పోలీసులను పిల్చి దీన్ని నేను తొక్కుతాను!' అనుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్ చేశాడు చమన్.

థంబ్ నెయిల్ తమాషాలు

**రాత్రి చల్లటి పాలలో ఇది వేసుకోని తాగితే బరువు తగ్గుతాం! నమ్మలేని ఫలితాలు!**

# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## సూపర్ సెలక్షన్ !

**ఇరవై ఏడేళ్ళ కొండబాబు ముప్పై రెండు కోట్లకు అధిపతి. తనకి వెనుక ముందూ ఎవరూ లేరు. అంటే...రిచ్ అనాథ! ఇతగాడు పుటుక్కున పోతే టోటల్ ఆస్తంతా ఎవరికి పోతుందో తెలీని పరిస్థితి. అందుకని తొందరగా తను పెళ్లి చేసుకుని తనకంటూ ఓ ఫ్యామిలీని సెట్ చేసుకోవాలనుకున్నాడు.**

ఇతగాడి మీద సినిమాల ప్రభావం కాస్త మెండుగా వుంది... ముఖ్యంగా గజనీ సినిమాలో సూర్య, ఆసిన్‌ల లవ్ స్టోరీ తనకి పిచ్చ పిచ్చగా నచ్చేసింది. సూర్య బ్యాక్‌గ్రౌండ్ ఏంటో తెలియకుండా అసిన్ ఆయన గారిని ఇష్టపడి ప్రేమిస్తుంది. దీన్నే ప్లటానిక్ లవ్ అంటారట. ఆ ప్రేమలో చంటి బిడ్డ నవ్వులో ఉన్నంత స్వచ్ఛత, మతి స్థిమితం లేని వాళ్ళల్లో వుండే ప్రశాంతత వుందని కొండబాబు నమ్మాడు.

అలాంటి నిర్మలమైన, నిష్కల్మసమైన ప్రేమ కోసం ఎన్నాళ్ళుగానో తపిస్తున్నాడు... తనని పెళ్లి చేసుకోమని ఎంతో మంది అమ్మాయిలు ఎగబడ్డారు. కానీ వాళ్ళందరూ తన అందం, కోట్ల ఆస్తీ చూసే పెళ్లి అనే సాకుతో తన లైఫ్‌లో చోటు సంపాదించాలని చూస్తున్నారని పసిగట్టి వాళ్ళని దూరం పెడుతూ వస్తున్నాడు.

కొండబాబు తను ఎవరో... తన బ్యాక్‌గ్రౌండ్ ఏంటో తెలియని అమ్మాయిని తనని లవ్ చేయాలనీ, తను అలాంటి అమ్మాయినే పెళ్లి చేసుకోవాలని చూస్తున్నాడు.

కొండబాబు అనుకున్నట్టుగా తన ప్లాన్ సఫలీకృతం కావాలంటే పేదరికంలో మగ్గుతున్న జనాల్లో తనూ మమేకం అయిపోవాలి. అక్కడ స్వచ్ఛమైన, కల్తీ, కల్మషం లేని మనుషులు తనకి దొరుకుతారు.

అందుకోసం గజని సినిమాలో సూర్య లవ్ స్టోరీని వాడుకున్నాడు. కొండబాబు తన రిచ్ లైఫ్‌ని త్యజించి పూర్ లైఫ్‌లోకి ఎంటరయ్యాడు.


రోడ్ మీద అమ్మే సెకండ్ హ్యాండ్ బట్టల్ని కొని తెచ్చుకున్నాడు. సినిమాలకు పనిచేసే కాస్ట్యూమర్, మేకప్‌మ్యాన్‌లా సూచనలు సలహాలు తీసుకుని పదహారణాల పేదవాడిలా రూపుదిద్దుకున్నాడు. తన బంగ్లాని, కాస్ట్లీ కార్లని వదలి ధారావిపేట్ అనే స్లమ్‌లో ఓ చిన్న ఇంటిని అద్దెకు తీసుకున్నాడు.

ఆ స్లమ్‌లో నివసించే వాళ్ళకి కొండబాబుని ఎవరో గుర్తించే సాధారణ పరిజ్ఞానం ఎవరికీ ఎలాగూ వుండదు. దాంతో ధారావిపేట్‌లో అక్కడ ఇక్కడా తిరుగుతూ అందరితో పరిచయాలు పెంచుకున్నాడు.

బతుకు తెరువు కోసమే ఇక్కడికి వచ్చినట్టు అబద్ధం చెప్పి అందర్నీ నమ్మించాడు.

కొండబాబుకు కూలిపని ఇప్పించాలన్న సదుద్దేశంతో ధారవిపేటలో వున్న ఓ పెద్దాయన అతని ఇంటికి వెళ్లి తనతో రమ్మని ఒక చోటకి తీసుకు వెళ్ళాడు. కొండబాబు అక్కడ చేయాల్సిన పని బాత్ రూమ్ క్లీనింగ్. డబ్బుగల వాళ్ళ ఇల్లు కాబట్టి బాత్‌రూమ్ శుభ్రంగా గానే వుంది కాబట్టి... అది క్లీన్ చేయడం కొండబాబుకు పెద్ద ఇబ్బంది అనిపించలేదు.

ముక్కు మూసుకుని అరగంటలో క్లీన్ చేసేశాడు.





వాళ్ళు ఇచ్చిన మూడువందల కూలి డబ్బులో ఆ పెద్దాయన రెండు వందలు నొక్కేసి ఓ వంద మాత్రం కొండబాబుకు ఇచ్చాడు.

మరుసటి రోజు అదే పెద్దాయన వచ్చి ఎవరిదో సెప్టిక్‌ట్యాంక్ క్లీనింగ్ కోసం... కొండబాబుని తీసుకెళ్లడానికి వచ్చాడు. తన ఆరోగ్యం బాగాలేదని తప్పించుకున్నాడు.

ఇలా వుండగా కొండబాబు వున్న పక్కింట్లో సరిత అనే ఓ ఆంటీ వుంది. ఆవిడ పని మనిషిగా వుంటే ఆవిడ కూతురు నందినీ మాత్రం ఓ లేడీస్ టైలర్ షాప్‌లో పని చేస్తూ వుంటుంది.

పెళ్లి అయిన కొత్తలో సరిత భర్త తనకి

వంకాయ కూర ఇలా తినడం వల్ల నాకు పీడకలలు వచ్చాయి! ఎందుకంటే...




తాగడానికి డబ్బులు ఇవ్వడం లేదని అలిగి దుబాయ్ వెళ్ళిపోయి అక్కడే ఒకావిడను పెళ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆరేళ్ళ వయసున్న నందినీని మాతృమూర్తి సరిత ఎన్నో కష్టాలను భరించి, బాధలు సహించి పెంచి పెద్ద చేసింది.

నందినీకి పాతిక సంవత్సరాలు దాటి పోయినా ఇంకా పెళ్లి కాలేదు. నందినీ పెద్ద అందగత్తె కాదు, పైగా పేదింటి పిల్ల అన్నిటికి మించి చాలా బాగా చదువుకుంది...ఇలాంటి అమ్మాయిని పెళ్లి చేసుకోడానికి ప్రస్తుత సొసై టీలో అబ్బాయిలెవ్వరూ సిద్ధంగా లేరు. ఇందు మూలంగా కుమారి నందిని... తన పేరుకు ముందు... శ్రీమతి అని పిలిపించుకోలేని దుస్థితిలో కొనసాగుతోంది.

పక్కింట్లో పనిలేకుండా వున్న కొండబాబు పక్కింటినందిని గురించి ఫుల్ డీటైల్స్ తెలుసు కోగలిగాడు.

ఓ ఫైన్ డే నందిని తన ఇంటి ముందు బర్రె పేడతో ఇల్లు అలుకుతుంటే ఆ సువాస నను ఆస్వాదిస్తూ అక్కడే నిలబడి ఆమె సొగ సుని చూస్తూ కనువిందు చేసుకుంటున్నాడు.

ఆ పని చేస్తూ యధాలాపంగా కొండబాబు ని చూసిన నందిని కాస్త అనీజీగా ఫీల్ అయి సిగ్గుతో మిళితమై వున్న చిర్రాకుతో ఇంట్లోకి వెళ్ళిపోయింది. నందిని అలా చేయడం కొండ బాబుకు పిచ్చ పిచ్చగా నచ్చేసింది.

ఒకరోజు టైలర్‌షాప్ నుండి నందిని ఇంటికి వస్తోంటే కొండబాబు తనని తాను ఆమెతో పరిచయం చేసుకున్నాడు. పక్కింటి వాడే కదాని కొండబాబుతో నందిని చను వుగా మాట్లాడింది. పక్కనే వున్న టీ కొట్టులో టీ తాగుదాం అన్నాడు కొండబాబు.

"ఇక్కడ వద్దు... వేరే చోట తాగుదాం! అక్కడైతే టీ ఐదు రూపాయలే." అని అంది నందిని.


అక్కడికి వెళ్లి ఇద్దరూ టీ తాగారు. టీ డబ్బులు కొండబాబే ఇచ్చాడు. కొండబాబు వైపు నందిని కృతజ్ఞతగా చూసింది.

ఆ తర్వాత నందినీ కొండబాబు వీలు న్నప్పుడల్లా ప్రేమించుకోసాగేరు. నెలరోజుల్లోనే ఇద్దరూ మూడేండ్లకు సరిపడా ప్రేమించు కున్నారు.

తామిద్దరికీ పెళ్లి అయ్యాక ఇదే స్లమ్ లో సింగిల్ బెడ్ రూమ్ కట్టుకోవాలనీ, టూవీలర్ ఒకటి కొనుక్కోవాలనీ, నెలకు ఒకసారైనా రెస్టారెంట్‌కు వెళ్లి భోజనం చేయాలనే తనకున్న స్వల్ప కోరికల గురించి కొండబాబుతో నందినీ చెప్పుకునేది.

ఇలాంటి చిరు చిరు కోరకలతో వున్న నంది నీకి తనకి కాబోయే భర్త కోట్లకు అధిపతి అని తెలిస్తే ఎంత సంభ్రమాశ్చర్యానికి గురవ్వ తుందో అని కొండబాబు అనుకున్నాడు.

నందిని తనకి దక్కిన ఈ మహర్దశకు పొంగి




ఫన్ సెయిల్ తమాషాలు

మిక్సీ తిరిగేటప్పుడు, పక్కన ఐ-ఫోన్ పెడితే ఏం అవుతుందో తెలుసా?

పోతూ తనని దేవుడిలా చూసుకుం టుంది... కాబట్టి పెళ్ళంటూ చేసుకుంటే నందినీనే మ్యారేజ్ చేసుకోవాలని డిసిసన్ తీసుకున్నాడు కొండబాబు.

ఒక రోజు కొండబాబు తన అమ్మకు బాగా లేదనీ ఇంటికి వెళ్ళడానికి వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ చార్జీలకు కూడా డబ్బులు లేవని బాధ పడుతున్నట్టు నటిస్తూ ఆ విషయాన్ని నందినీ తో షేర్ చేసుకున్నాడు.

దాంతో నందిని తన కాళ్ళ పట్టీలు అమ్మి ఏడు వందలు తెచ్చి ఇచ్చింది. ఆ పట్టీలకు, నందినీకి ఎంతో ఎమోషనల్ కనెక్షన్ వుంది. నందినీ చిన్నగా వున్నప్పుడు తన నాన్న ఓ వారం రోజులు తాగుడు మానేసి ఆ డబ్బుతో ఆ పట్టీలను కొన్నాడు.

కొండబాబు మీద నందినీకి వున్న లవ్, ఇష్క్, కాదల్‌ని దండిగా వుందని నాలుగైదు ఇన్సిడెంట్ల లో ప్రూవ్ అయింది. అతగాడంటే ఆమెకి చచ్చేంత ఇష్టమని రుజువు కాబడింది. ఇక తన డ్రామాకి డేరా దింపేయాలని కొండ బాబు నిర్ణయించుకున్నాడు.

ఒకరోజు ఓ ఖరీదైన కారులో సూటూ బూటూ వేసుకుని దిగాడు కొండబాబు.

ఆయన గారిని అలా చూసిన నందినీ, ఆమె అమ్మ షాక్ అయ్యారు.

కొండబాబు తన ఎవరో తన స్టేటస్ ఏంటో చెప్పగానే వాళ్ళు ముందు వర్ణించలేనంతగా షాక్ అయి ఆనక సర్ప్రైజ్ అయి పోయారు.




ఇద్దరికీ ఆ షాక్ నుండి కోలుకోడానికి కొన్ని గంటలే పట్టింది.

"నా లైఫ్ భాగస్వామి కోసం నేను ఇన్నాళ్ళూ ఎదురు చూస్తున్న అమ్మాయివి నువ్వే నందిని! సో...నేను నిన్ను పెళ్లి చేసుకుంటున్నా. రేపే మన పెళ్లి" అని... "ఇదిగో! తాకట్టు షాప్‌లో నువ్వు అమ్మేసిన నీ ఎమోషనల్ కాళ్ళపట్టీలు." అని వాటిని నందినీకి ఇస్తూ అన్నాడు.

నందినీ అవి తీసుకుని కొండబాబుని పట్ట లేని ఆనందంతో హగ్ చేసుకుంది. సరిత తన కూతురి అదృష్టానికి మురిసిపోతూ రెండు ఆనంద భాష్పాలు టప టపా రాల్చింది.

✦✦✦


కొండబాబు, నందినీల పెళ్లి జరిగి పోయింది... ''రాయిని ఆడది చేసిన రాముడివా... గంగను తలపై మోసే శివు డివా. ఏమనుకోనూ... నిన్నే మనుకోనూ... నేనేంటీ.. నాకింతటి విలువేంటీ.. నీ అంతటి మనిషితో నాకు పెళ్లి ఏంటీ.." అనే పద్ధతిలో కొండబాబుతో మెలుగుతోంది నందిని.

ఇలా వుండగా... ఒక చల్లటి మార్నింగ్ వెచ్చటి కాఫీ తాగుతూ లాన్ లోకి వచ్చాడు కొండబాబు.

అక్కడే ఓ చెట్ల పొదల మాటున ఎవరి తోనో నందినీ సీక్రెట్‌గా ఫోన్‌లో మాట్లాడు తోంది. నందినీకి కనబడకుండా కొండబాబు దాక్కోని ఆ డైలాగుల్ని విన్నాడు.

"...మా ఇంటి పక్కన వున్న కొండబాబు రిచ్ పర్సన్ అని నాకు ముందే తెల్సినా అదేమీ తెలీనట్టు డ్రామా ఆడుతూ, వాడి మీద కన్సర్న్ చూపేదాన్ని... ఆ పూర్ ఫెలో అది నిజమని నమ్మి నన్ను పెళ్లి చేసేసుకున్నాడు .. ఏంటీ.. ఒకవేళ ఆ విషయం తెలిస్తేనా? నో ప్రాబ్లం.. నాకు డివోర్స్ ఇస్తాడు... అలా అయినా నాకు వాడి ఆస్తిలో నాకు సగం వస్తుందిగా!" అని ఎవరితోనో హ్యాపీగా చెబుతోంది.

ఇది విన్న కొండబాబుకు ఒళ్ళంతా చెమ టలు పట్టాయి... గొంతు తడారిపోయింది. ఫైనల్ గా కళ్ళు బైర్లు కమ్మి అక్కడే కుప్పకూలి పోయాడు.




మీ తలమీద ఎడమచేయి పెట్టి 10 రోజులు ఇలా రాస్తే, రకీమని శుభవార్త వింటారు!



# సినిమా తీద్దామా?

## సీన్ సీన్‌కో రైటర్!

గొలుసు సీరియల్

**ఈ నెల రచయితలు: ✦ రావిరేల మహాలక్ష్మి ✦ షమీమ్ ✦ డా. వాసంతి కొల్లూరు (మైనా విశ్వకర్మ)**

### తొమ్మిదవ సీన్– రావిరేల మహాలక్ష్మి

(గత సంచిక తరువాయి)

**"మేనర్స్ లేకుండా తలుపు విరిగిపోయేలా బాదడమే కాకుండా, మీ అన్నయ్య గారిని పట్టుకుని ఎంతలేసి మాటలు అంటున్నదో! 'పల్లెటూరి గొడ్డు' (కంట్రీ బ్రూట్) అన్నది కోపంగా కాంతం.**

**"అబ్బా....నానోపాలి కర్రుచ్చుకున్నానంటే ఈపులు మోగిపోవాల. పల్లెటూరి గొడ్డంట దిగొచ్చినారు బస్తీ గుండమ్మలు పనోల్లకు పైసలెగస్త్రా ఇచ్చి, పక్కింటి ముచ్చట్లు సెప్పించుకుంటా... ఇంటాయన చేత బోకులు దోమిస్తా...ఉండారు." అంటూ చేతులు తిప్పిరెండు అడుగులు ముందుకు వేసి, ఛాయాదేవి మీదకి వెళ్ళింది చాముండి.**

గుండె చేత్తో పట్టుకొని మెల్లిగా కిటికీ దగ్గరికి వచ్చి బయట జరుగుతున్న భాగవతాన్ని చూస్తున్నాడు శేషాచలం.

తల్లి వెనకే వచ్చి ముందుకు వెళ్లే సాహసం చేయక బిక్క చచ్చిపోయి ఒక పక్కన నుంచుని తొంగి తొంగి చూస్తున్నాడు మహేష్.

అప్పటికే కమ్యూనిటీలో వాళ్లంతా చేరిపోయారు.

ఎప్పుడు వచ్చాడో తెలియదు ఏకనాథం తన 1974 కెమెరా పట్టుకుని ఇదంతా షూట్ చేస్తూ గుండ్రంగా తిరుగుతూ... "చాలా బాగుంది! అలాగే కంటిన్యూ చేయండి... నువ్వు ఇంకొంచెం గట్టిగా చెప్పమ్మా చాముండి... కాంతం గారు మీరు అసలు తగ్గకండి!" అంటూ అరుస్తున్నాడు.

ఛాయాదేవి వెనకే పరుగు పరుగున అక్కడికి వచ్చిన సుయోధనరావు తనకు తెలియకుండానే షూటింగ్ తీసేస్తున్నారన్న గాభరాలో పద్యంలాంటి ఆలాపన అందుకున్నాడు...

"ఒకతెకు జగములు వణకున్
అగడితమై ఇద్దరైన అంబుధులింకున్
ముగురాడవారు కలిసిన
సుగుణాకర పట్టపగలె చుక్కలు రాలున్...
ఆ...... ఆ......ఆ...." అంటూ రాగం తీస్తూ కెమెరా ముందుకు పరుగులు పెట్టాడు.

"ఏమిటే నీ పిచ్చివాగుడు? ... ఊరుకుంటున్నాం కదా అని రెచ్చిపోతున్నావా! నంగనాచి! నీ మొగుడిని నువ్వు ఎన్నిసార్లు కొట్టావో నాకు తెలియదనుకున్నావా...నీ మొహం మండా, చుప్పనాతి శూర్పణక... ఏ అధికారం ఉందని ఇక్కడికి వచ్చి తగాదా పెట్టుకున్నావు అసలా?" అంటూ ఊడిపోయిన జుట్టును గట్టిగా ముడేసి, చీరకొంగు పైకి దోపి... నోరంతా సాగదీసి, గుడ్లురిమి చూస్తూ... చాముండి మీదికి మాటల తూటాలు విసిరింది ఛాయాదేవి.

భూమి దద్దరిల్లింది.

> **ఫ్లాష్‌బ్యాక్**
> శేషాచలం పదవీ విరమణ చేశాక, వచ్చిన డబ్బులలో మిగిలిన ఓ లక్ష రూపాయతో తన చుట్టూ ఉన్న వాళ్ళని వాడుకుని ఒక చిన్న ఓటీటీ సినిమా తియ్యాలన్న ఉద్దేశంతో పరిచయస్థులను వాడుకునే క్రమంలో...

**హీరోయిన్ అమంత ఫోన్ కాల్ లీక్ అయింది... ఆమె ఏమన్నదో వింటే షాక్ అవుతారు!**




పిడుగులాంటి ఆ మాటలకు కమ్యూనిటీలో ఫ్లాట్స్ అన్ని గడగడ వణికాయి. రీసౌండ్ తో ఆకాశం కంపించింది.

ఒక్క క్షణం అక్కడున్న వాళ్లంతా అవాక్కయి పోయారు.

బంగాళాఖాతంలోని వాయుగుండం తుఫానుగా మారి ఇక్కడే తీరాన్ని చేరినట్లు ఉంది అక్కడి వారి పరిస్థితి.

ప్రతిభ ఎప్పుడు వచ్చిందో తెలీదు...

"కెవ్వు ....." అంటూ భయంగా మహేష్‌ను గట్టిగా చుట్టేసి కళ్ళు మూసుకుంది.

ఏకనాథం స్పీడుగా తన కెమెరాను అటు వైపు జూమ్ చేశాడు.

అప్పుడే బయటికి వచ్చిన శేషాచలం–

"అందరూ చాలా బాగా చేస్తున్నారు... మీ అందరిలో ఇంత టాలెంట్ ఉందని ఊహించాను కాబట్టే ఈ సినిమా ప్లాన్ చేశాను..." అంటూ చప్పట్లు కొట్టాడు.

"ఏమిటీ! ఇదంతా షూటింగా? మన వైపు కెమెరా ఒకసారన్నా వచ్చి ఉంటుందంటావా? అయ్యో! మంచి చీరన్నా కట్టుకోలేదే!" అంటూ ఆడవాళ్ళు వాపోతూ, ఎటువాళ్ళటు కదిలారు.

'జరిగిన సన్నివేశాన్ని తనకు అనుకూలంగా మార్చుకొని, గండం నుంచి గట్టెక్కటమే దర్శకత్వ ప్రతిభ.' అని మనసులో అనుకుంటూ...

చాముండేశ్వరి వైపు చూశాడు శేషాచలం.

నిప్పులు కక్కుతున్న కళ్ళతో చాముండేశ్వరి చూస్తున్న చూపులకు వాళ్ళిద్దరూ అక్కడికక్కడే భస్మామైపోతారేమో అనిపించింది శేషాచలంకు.

"హవ్వ..." అంటూ బుగ్గలు నొక్కుకుని... అటువైపే విచిత్రంగా చూస్తున్నది ఛాయదేవి.

## పదవ సీన్–షమీమ్

"ఏట్టెట్టా సినిమా షూటింగా?" అంది చాముండేశ్వరి కోపంగా.

"అయ్యో ముందే తెలిసి ఉంటే నేను ఈ చేయి కడుక్కొని వద్దునుగా!" అంటూ తమ ఫ్లాట్ వైపు వెళ్తున్న ఛాయాదేవిని–

"మరేం ఫర్వాలేదు అమ్మాయ్! రియాలిటీకి దగ్గరగా ఉంటుంది, నువ్వు అలాగే ఉండు!" అంటూ ఆపేశాడు శేషాచలం.

ఇక్కడ మహేష్, ప్రతిభ ఇద్దరు ఒకరి కళ్ళలో ఒకరు చూసుకుంటూ... ఈ ప్రపంచంతో మాకేం సంబంధం లేదు అన్నట్టు "పెద్దలొద్దంటున్నా ప్రేమ తప్పని అన్నా జానేభీదో యార్..." అంటూ డ్యూయెట్ వేసుకున్నారు.

ఇటు సుయోధనరావు తన ప్రతిభాపాటవాలు ఏ మాత్రం తగ్గకూడదు అని ఇంకో

హీరో అజయ్ దేవతకొండ కి పెద్ద షాక్... కొత్త హీరో వల్ల పెద్ద ట్విస్ట్!
థంబ్ నెయిల్ తమాషాలు

పద్యం అందుకోబోయాడు. కానీ... అంతలోనే చాముండేశ్వరి చూపు మహేష్ ప్రతిభపై పడి కోపంతో ఊగిపోతూ...

"ఒరెయ్ సన్నాసి ఆ అమ్మాయిని అలా అతుక్కుపోయినావేందిరా? జరుగహే!" అంది.

తల్లి గొంతు విని ఈ లోకంలోకి వచ్చిన మహేష్ ప్రతిభకు దూరంగా జరిగాడు.


"గిదిగో పెద్దమనిషి ఇబ్బుడే సెప్తాండా... సినిమాలు, వేషాలు అంటూ మా మగేషు గాడి జోలికొస్తే ఊరుకునేది లేదు!" అంది కోపంగా.

ఆ మాట వినగానే మహేష్– "అమ్మా..." అంటూ కెవ్వున అరిచాడు.

"గేంది రా అమ్మా అంటాండావు?... గీ మాదిరి సేస్తావున్నావు? మతి గాని దప్పిందా ఏమి? సాలుగాని ఇంటికి బా ఇంక!" కోపంగా అన్నది చాముండేశ్వరి కోపంగా.

"అమ్మా! ఆరు, నూరైనా, వంకాయ వేప కాయ అయినా నేను నటించేదే, తగ్గేదేల్యా!" అన్నాడు మహేష్ ఆవేశంగా.

" ఏందిలో పిలగాని వని జూస్తాంటే ఎక్కువ జెస్తాన్నవు. ఎనకా ముందు ఆలోసించబడలా? పోరిని ఎంటిస్కోని ఎకసెక్కాలు బడతన్నావా ఏంది? ఇక్కడింత రచ్చైతా ఉండేది నీ మూల కంగా గాదా? మెండితనం సేసినావంటెబంద కేసి రాస్తారో... యామనుకుంటివో?" అన్నది గుడ్లెర్లజేసి చాముండేశ్వరి..




ఇంతలో ప్రతిభ ఎంటరయ్యి–

"ఆంటీ... ఆంటీ! ప్లీజ్ ఒప్పుకోండి... ఈ రోజుల్లో ఓటీటీ సినిమాలు ఆస్కార్ లెవెల్లో ఉంటున్నాయి, ఈ సినిమా గనుక హిట్టయితే ఈ కాలనీకి మీరే మహారాణి, ఇప్పటికే ఈ కాలనీలో మీ మాటకి తిరుగులేదు... ఇక మహేష్ హీరో అయ్యాడు అంటే అప్పుడు మీ రేంజే వేరుగా ఉంటుంది... ఇప్పుడు కాలనీ లీడర్ అయిన మీరు, ఈ సినిమా హిట్టయితే సెలెబ్రిటి అయిపోతారు. అప్పుడు జనాలు మహేష్ ఆటోగ్రాఫ్ కోసం మీ ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు!... అంతే కాదు సినిమా హిట్టయితే ఒక్కసారిగా బోలెడు డబ్బు వచ్చి పడుతుంది, అప్పుడు మీరు పూటకి ఓ చీర మారుస్తూ, ఠీవిగా అటూ, ఇటు తిరుగుతూ పని వాళ్ళతో పనులు చేయిస్తూ దర్జాగా కాలు మీద కాలు వేసుకుని కూర్చోవచ్చు! ఒక్కసారి ఆలోచించండి ఆంటీ ప్లీజ్!..." అంది బతిమాలుతూ.

ఆడపిల్ల అంతగా అడిగింది అనో... లేక మరోటో తెలియదు కానీ చాముండేశ్వరి కాస్త తగ్గింది. అంతే కాదు మహేష్‌కి తనకి సెలబ్రెటీ హోదా వస్తుంది అని పొంగిపోయింది, కానీ పైకి మాత్రం బింకంగా...

"సరే నేనొప్పుకుంటా గానీ గీ సినిమాల యావలో పడి సదువుకోకుండా ఉంటే మాత్రం నేను ఒప్పుకోను!" అంది కోపంగా.


"మహేష్ చదువు బాధ్యత నాది!... మీరు దాని గురించి కంగారు పడకండి!" అంటూ అభయం ఇచ్చింది ప్రతిభ.

సందు దొరికింది కదా అని శేషాచలం... కాంతంని కాక పట్టడం మొదలెట్టాడు.

"చూశావా కాంతం! చాముండేశ్వరి తన కొడుకుని హీరో చేయడానికి ఒప్పుకుంది... నువ్వెందుకు నటించకూడదు ఏం చాముండేశ్వరి ఒక్కటే పూటకి ఓ చీర మార్చి దర్జాగా ఉండాలా? నీకేం తక్కువ?!" అన్నాడు.

"నేనా?!" అంది కాంతం ఆశ్చర్యంగా.

"అవును కాంతం ఒక్కసారి ఆలోచించు... నేను డైరెక్టర్, నువ్వు హీరో తల్లివి, సుయోధన




ఫంచ్ సెయిల్ తమాషాలు

**హీరో అల్లంకొండ కార్తీక్ సీక్రెట్ మీటింగ్ వైరల్... జనం ఆలోచనలో పడ్డారు!**

రావు, ఛాయాదేవి హిరోయిన్ తల్లిదండ్రులు." అన్నాడు వాళ్ళ వైపు ఓరగా చూస్తు...

" నేను హీరోయిన్‌కి అమ్మను ఏంటి?... నాదింక చిన్న వయసే!" అంది ఛాయాదేవి పైట సరిచేసుకుంటూ.

"నీది చిన్న వయసే కానీ... ఎంత మంది చిన్న వయసులో తల్లి పాత్రలు చేయడం లేదు?" అన్నాడు సుయోధన రావు తెలివిగా.

"అయితే సరే!" అంది ఛాయాదేవి... తనని తాను సెలబ్రిటీగా ఊహించుకుంటూ.


అలాగే ప్రతిభ తల్లిని ఒప్పించే బాధ్యత ఛాయాదేవికి అప్పగించారు అంతా కలిసి.

మొత్తానికి సినిమా షూటింగ్ కోసం లైన్ క్లియర్ అయింది.

శేషాచలం డైరెక్టర్ కం ప్రొడ్యూసర్, ఏక నాథం కెమెరామెన్ , కాంతం మహేష్ తల్లి, ఛాయాదేవి, సుయోధనరావు ప్రతిభ తల్లి దండ్రులుగా నిర్ణయం జరిగింది.

ఎవరి కాస్ట్యూమ్స్ వాళ్ళవే అంటూ శేషా చలం ముందే చెప్పేశాడు.

ఇక షూటింగ్ మొదలవ్వడమే తరువాయి.




## పదకొండవ సీన్–
## డా. వాసంతి కొల్లూరు (మైనా విశ్వకర్మ)

వారం తర్వాత బౌండు స్క్రిప్టు ముందు పెట్టుకుని కూర్చున్నాడు శేషాచలం.

బెల్లం చుట్టూ మూగిన ఈగల్లా మహేషు, ప్రతిభారాణి, సుయోధనరావు, ఏకనాధం దాని వైపు ఆశగా చూస్తూ కూర్చున్నారు.

"చూడండి! ఇది డైలాగ్స్, సాంగ్స్, లోకే షన్, కెమెరా యాంగిలు సహిత స్క్రిప్టు... మన సినిమాకిదే ప్రాణం!" తాదాత్మ్యంగా చెప్పాడు శేషాచలం.

అది దాదాపుగా పది ఎన్సైక్లోపీడియా బ్రిటానికాలంత సైజుంది.

"అంటే మాయల ఫకీరు ప్రాణం చిలకలో ఉన్నట్టు... మీ ప్రాణం ఇందులో ఉందన్న మాట." సుయోధన్ రావు దాన్ని పట్టుకోబోతూ అన్నాడు.

"చత్! పట్టుకోకండి, నా స్క్రిప్టు మీద చెయ్యి కాదు, వేలెట్టినా ఒప్పుకోను. ఇంతకీ ఈరోజు మన మీటింగ్ ముఖ్య ఉద్దేశం ఏవిటంటే... ఓ వారం పాటు మనం యాక్టింగ్ వర్క్ షాప్ నిర్వహించబోతున్నాం." ఎనౌన్స్ చేసాడు.


"నాకు కిరాణా షాపు, మెకానిక్ షాప్ తప్ప ఇంకేషాపుకీ వెళ్ళిన అనుభవం లేదు సార్!" మహేష్ సిన్సియర్‌గా అన్నాడు.

"నాకైతే టైలరింగ్ షాపొకటే తెలుసండీ" అంది ప్రతిభ.

"నేనీ మధ్యే ఫోటోషాపులో వేలెట్టా..." ఏకనాధం మొహమాటపడుతూ చెప్పాడు.


"ఆ..నోట్లో నూడుల్స్ పెడితే కొరకలేరు మరి మీరంతా... సినిమా తీయడం అంటే ఆటలనుకుంటున్నారా?" శేషాచలం కోపంగా అన్నాడు.

"చూడండి నాన్నలూ... యాక్టింగ్ వర్క్ షాపంటే డ్రామా రిహార్సల్స్ లాంటిది. శేషా చలంగారూ, ఈ అవకాశాన్ని నాకిప్పించండి, మనోళ్ళని జిల్లా లెవిలు కాదు ఏకంగా నంది నాటకోత్సవాల లెవిలికి ట్రైనింగ్ చేసేస్తాను." ఒకేసారి అందరితో మాట్లాడేస్తూ ఉత్సాహంతో పైకి లేచాడు సుయోధన్‌రావు. **(సశేషం)**




హీరోయిన్ కనిష్క సీక్రెట్ ఫోటో లీక్ అయిందా? సోషల్ మీడియా ఫైర్!

ఫంటా సెటైల్ తమాషాలు




మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! 19

# బీవీఎస్

**నే**ను కార్టూనిస్ట్ అయ్యానంటే – జయదేవ్ గారు – 'వీడు కార్టూనిస్ట్ కాగలడు' అని అలనాడు గుర్తించి ఇచ్చిన ప్రోత్సాహం చలవే! 1983లో వారే విజయ పత్రికలో నా తొలి కార్టూన్ ప్రచురించారు. కార్టూనిస్టులందరి లైను బాణీ గమనించినందున కార్టూనింగ్ ఒక హాబీ అయింది.

నా కార్టూన్లలో హాస్యంతో పాటు వ్యంగ్యం తొణుకుతూ ఉంటుంది. ఆలోచింపజేసే సామాజిక కార్టూన్లు – ముఖ్యంగా రోడ్ సేఫ్టీ, ధరలు, ప్రేమలు, పెళ్లిళ్లు భాష వంటి అనేక అంశాలు చోటు చేసుకుంటాయి. మొగుడు పెళ్ళాల మధ్య నిత్యం జరిగే లడాయిలను పెంచి కార్టూన్లుగా మలచాను. నేను ప్రచురించిన బీవీఎస్ కార్టూన్ల 'ఈ ఫ్లిప్ బుక్' లో మొగుడ్స్ పెళ్లామ్స్ అనే టైటిల్‌తో కనబడతాయి. 'ఈ ఫ్లిప్ బుక్'కి తెలుగులో నవ్వులు పొరలే పుస్తకంగా నామకరణం చేశాను. ఇందులో 'నవ్వుల డాక్టర్' శీర్షిక పేరుతో ఆరోగ్యం ఆహారం విషయంపై పలు నవ్వించే కార్టూన్లు కూడా ఉన్నాయి. ఈ ఉచిత పుస్తకం కోసం ఇక్కడున్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.


ఎల్ఐసిలో 38 ఏళ్ళు పనిచేసి డివిజనల్ మేనేజర్‌గా రిటైర్ అయ్యాను. ప్రస్తుత నివాసం హైదరాబాద్. కథలు కూడా వ్రాశాను. ప్రింటింగ్, వెబ్ పత్రికల్లో, ప్రచురింపబడ్డాయి. రాష్ట్రస్థాయి పోటీలలో బహుమతులు వచ్చాయి. మరో మలుపు అనే కథా సంకలనం వెలువరించాను.


కార్టూనిస్టుగా నేను డిజిటల్‌గా అప్డేట్ అయ్యానంటే అందులో మా తమ్ముడు శ్రీరవీంద్రబాబు, శ్రీరామశేషు, శ్రీలేపాక్షిగార్ల పాత్ర వారు చూపిన మార్గదర్శకత్వం గణనీయం. మరువలేనిది.


ప్రముఖ కార్టూనిస్టుల ప్రోత్సాహం, తోటి కార్టూనిస్టుల ఆదరణ, స్నేహ వాత్సల్యాలు నేను చేసుకున్న అదృష్టం.


నెల నెల ఏటేటా ఎన్నో బహుమతులను ఇచ్చి, ఇస్తూ – సదా ప్రోత్సహిస్తున్న హాస్యానందం రాము గారికి శతధా కృతజ్ఞుడను!!

–బీవీఎస్


















ఫన్ సైయిల్ తమాషాలు: రాత్రి 11:54కి రోజూ నేను చేసే పని ఎవరికీ తెలియదు... ఇప్పుడే చెప్పుతున్నా!














మీ పళ్ళు తోమే ముందు ఇలా చేస్తే, లైఫ్ లో మీ పళ్ళు పీకించుకోవాల్సిన అవసరం రాదు! థంబ్ నెయిల్ తమాషాలు




గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969

## పేరట్ ఇన్ ద కేజ్...

**"ఏవండీ..." అంటూ మధుకి దగ్గరగా వచ్చి... "మీ నాన్నగారు పొద్దున్నే లేచి స్నానం చేసారు. ఆ తర్వాత నీట్‌గా తయారయ్యారు. తర్వాత..." అని ఇంకేదో చెప్పేంతలో... "ఆ తర్వాత ఫ్యాంటు వేసుకుని చొక్కా తొడుక్కునుండాడు. అయినా డీటెయిల్డ్‌గా ఆయన దినచర్య చెప్పడానికా ఇంత హడావుడి చేసింది. నేనింకేదో అనుకుని... గోడకి ఆనుకుని విన్నాను. పో అవతలకి!" చిరాగ్గా కసురుకున్నాడు.**




"సగం విని పూర్తిగా అపార్థం చేసుకున్నారు. మావయ్య అలా తయారయ్యి, వెనక్కి వెళ్ళిపోతా అని అల్మారాలో ఐరన్ చేసి పెట్టిన బట్టలని, పట్టు బట్టి మరీ ఆయన ట్రావెల్ బ్యాగ్లో కుక్కి మరీ సర్దుకుంటున్నారు. 'ఎక్కడికి మావయ్యా' అని అడిగితే, ఈ అశాంతి నిలయం నుండి ప్రశాంత నిలయానికి..." అంటూ నా వంక కారంగా చూసి చెప్పారు." అయోమయంగా చూస్తూ చెప్పింది.

"అదేంటి? అలా జరగడానికి వీల్లేదే... అయినా ఒక్కడే వెనక్కి వెళ్ళి అక్కడ ఏం చేస్తాడు. ఏదో మనల్ని బెదిరించడానికి అయుంటుందిలే!" అన్నాడు మళ్ళీ అద్దంలో తలదూర్చి, తల దువ్వుకుంటూ...

"అబ్బా! మీతో చెప్పడం కన్నా తెలివి తక్కువ తనం ఇంకోటి ఉండదు. మీరు దువ్వుకోవడం ఆపి ఆయన్ని దువ్వండి. మావయ్యగారు గానీ నిజంగా వెళ్ళిపోతే, మన చుట్టాల్లో మనం చుట్ట పీకల్లా చులకనగా మిగిలిపోతాం."

"సరే" అని దువ్వెన పక్కన పడేసి, అతని బెడ్రూంలోకి వెళ్ళి... "నాన్నా ఏం చేస్తున్నావ్? బట్టలెందుకు సర్దుకుంటున్నావ్? ఎక్కడికీ?" అడిగాడు ఆవదం మొహంతో.

"ఇంకెక్కడికి? విశాఖలో మన ఇంటికి... ఏవిటో తెలీదు... హఠాత్తుగా వెళ్ళిపోవాలనిపించింది. పైగా మీ అమ్మ కూడా రాత్రి కల్లోకి వచ్చి అల్లకల్లోలం చేసింది. నన్ను ఆ ఇంటికి రమ్మన్నట్టు ఒకటే కల... సరే నేను కూడా లేచి చూస్తే, ఏదో లోటు. అందుకే మీ అమ్మ పోయిన అదే ఇంట్లో గడిపితే, తనతో ఉన్నట్టు ఉంటుందని ఇలా బయల్దేరిపోతున్నాను".


"అదేంటి నాన్న అలా అంటావ్?... అమ్మ పోయిన తర్వాత, నువ్వు ఒంటరి అయిపోయిన తర్వాత, ఇక అక్కడ ఉండలేన్రా అంటే... ఇక్కడికి చెన్నై తీసుకు వచ్చేసాను. మళ్ళీ అక్కడికి వెళితే అమ్మ జ్ఞాపకాలు నిన్ను వెంటాడతాయి, అందుకని ఇక అక్కడికి వెళ్ళనని, ఎప్పటికీ ఇక్కడే మాతోనే ఉండిపోతానన్నావ్... మేమూ సరే అన్నాం. నువ్వు కూడా నాతో, మీ కోడలుతో, మనవరాలితో పూర్తిగా కలిసిపోయావని అనుకున్నాం... కానీ హఠాత్తుగా మళ్ళీ నువ్వు విశాఖ వెళ్ళిపోవడం ఏమిటి?... నాకేమీ అర్థం కావడం లేదు. జంట లేకుండా ఒక్కడివే ఒంటిపిల్లి రాకాశిలా ఆ ఇంట్లో ఎలా ఉండగలవు... అయినా నీకు ఇక్కడ ఏ లోటు జరిగింది. ఇప్పుడు అర్ధాంతరంగా నువ్వు ఒక్కడివే వెనక్కి వెళ్ళి అక్కడ ఉండాల్సినంత పరిస్థితి ఏమి దాపరించిందని?" చిరాగ్గా అడిగాడు.

"అది కాదురా! అన్నీ ఉన్నా ఎన్నో కోల్పోతున్నట్టుగా ఉంది. ఏదో లోటు మాత్రం నన్ను వెంటాడుతోంది. మీ అందరూ ఉన్నా, మనసు చిందరవందరగా ఉంటోంది... అందుకనే వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను. ఎఫెక్షన్ పంచుతున్నారు కానీ, బంగారు పంజరంలో

థంబ్ నెయిల్ తమాషాలు
మొబైల్ ఫోన్ ఆన్ చేసాక... ఇలా చేస్తే ఛార్జింగ్ తగ్గమన్నా తగ్గదు!

ఇన్ఫెక్షన్ సోకిన చిలకలా అయిపోయాను. సర్కస్ పులిలా కాలం గడుపుతున్నాను... అందుకో, మరి ఎందుకో, మనసు అటు తిరిగి ఇటు తిరిగి చివరికి ఇలా అనిపించింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే, ఇక్కడ మనస్ఫూర్తిగా ఉండలేకపోతున్నానురా! నువ్వు లోటు చేయ లేదు కానీ... ఏదో నీళ్ళ లోటాలో పడ్డ బొద్దింకలా తయారయ్యాను. సిగరెట్ తాగితే మీ ఆవిడ గుర్రుగా చూస్తోంది. అలాగే నేను క్రికెట్ లాంటి వేరే రకం చానల్స్ పెట్టుకుంటే... అదోలా చూసి సీరియల్స్ పెట్టండి మావయ్య గారు అంటోంది. ఇటు పక్క మోహవాటం, అటు పక్క అనురాగం, ఇలా బ్యాలెన్స్ చేయలేను. నటించలేక నటిస్తూ రోజూ చచ్చిపోతున్నాను. కనుక నన్ను ఫ్రీగా వదిలేస్తే, నేను అక్కడ నా ఇష్టం వచ్చినట్టు ఉండి చస్తాను. ఏదో ఇన్నాళ్లు మీతో గడిపాను, ఇక ఈ పొద్దు నన్ను ఆపొద్దు, వెళ్ళిపోతాను!" అన్నాడు.

"నా తప్పు లేకపోయినా నన్ను క్షమించండి మావయ్య! ఇకనుండి మీరు క్రికెట్ చూస్తున్నప్పుడు నేను సీరియల్స్ పెట్టండి మావయ్య అని అడగను, మీరు సిగరెట్ తాగుతున్నప్పుడు, అటుగా రావాల్సి వచ్చినప్పుడు... కొంగుతో ముక్కు మూసుకొని నడవను. బయట మైసూర్ బోండా, రవ్వదోస ఇంటికి తెచ్చుకుని తిన్నా, ఇంట్లో వండాను కదా మావయ్య... బయటివి ఎందుకు అని రాగం తీయను!" అంది కోడలు.




లలిత ఇలా ముగించగానే మధు అందుకుని... "ఔను నాన్నా! నేను కూడా ఆరోగ్యం పేరుతో నిన్ను మరీ కంట్రోల్ చేయను. నువ్వు బార్‌కి వెళ్ళే దారికి నేను అడ్డురాను. స్వీట్లు తిన్నా సీరియస్‌గా నీతో మాట్లాడను. ఆవకాయితో అన్నం కలుపుకున్నా నీపై ఆవేశానికి లోనుకాను." చెప్పాడు.


"అబ్బే... వాటి గురించి మాత్రమే కాదర్రా! ఇందాక నే చెప్పినట్టు, ఏదో లోటు అంతే. మీరు ఏదో అన్నారని కాదు." అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"అయితే నువ్వు వెళ్ళడం తప్పదా నాన్నా!" బిక్కమొహంతో చూస్తూ అడిగాడు మధు.

"తప్పదురా! నేను వెళ్లాల్సిందే. గాలి మళ్ళితే అప్పుడప్పుడు ఇక్కడకు వస్తూ ఉంటాను. మీరు కూడా కుదిరినప్పుడు రండి! అంతేగాని, నన్ను ఇక్కడ మాత్రం ఉండమని బలవంతపెట్టొద్దు. పైగా నాకు పెన్షన్ వస్తుంది... నా ఖర్చులు నేను చూసుకోగలను. అలాగే చుట్టుపక్కల స్నేహితులు ఉన్నారు, ఊసుపోతుంది. ఇక్కడ బిక్కు బిక్కు మంటూ ఎందుకురా?! కాబట్టి, నేను అడవి చిలకలా బతకడానికి వెనక్కి వెళ్ళిపోతున్నాను." చెప్పాడు.

"నువ్ వెళ్లిపోతుంటే బాధగా ఉంది నాన్న!" అని పైకి అనేసి...

నాన్న ఇలా చేసాడేంటి? ఆయన ఉన్న ఆ పాత ఇల్లు అమ్మేసి, ఇక్కడ ఒక విల్లా కొందామనుకుంటే, నా ప్లాన్ మీద నీళ్లు జల్లేసాడు అని మనసులోనే నలిగిపోయాడు మధు.




రోజూ 3 నిమిషాలు చేతులు ఇలా తిప్పితే డయాబెటీస్ పోతుంది! ఛాలెంజ్!
ఫింబ్ సెయిల్ తమాషాలు


# నెల నెలా నవ్వుల వెన్నెల





ప్రపంచ **తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- ట్రంప్ టారిఫ్


నిర్వహణ: **లాల్**






















**ఫంబ్ సెయిల్ తమాషాలు** నా టిఫిన్‌లో ఇది కచ్చితంగా ఎందుకు ఉంటుందో... ఇదే అసలు రహస్యం!

















హీరో సుభాష్ కడుపు నొప్పి వల్ల సినిమా డిలే అయిందా? డైరెక్టర్ రియాక్షన్!

# పదానందం-26



కూర్పు: **పోపూరి విశ్వనాథ్, 9133197111**



**ఆధారాలు:**


**అడ్డం:**

1. పండే ఆకు (4)
3. చెదరిన స్వేదం (3)
5. అత్తమీద కోపం–మీద అని సామెత (2)
6. భూస్వామి (4)
8. ద్వేషం (2)
9. ఆనందించు, శృంగార చేష్ట (3)
10. .......... చేరదేసి మొగ్గ (4)
11. ఇళ్లమీద, గోడలమీద ఎక్కడైనా... పెరిగేచెట్టు (2)
13. ...........కప్పిన నిప్పు (3)
15. పుటుక్కు జరజర......... (4)
17. పాలు తోడుపెడితే 'వృద్ధి' (3)

**నిలువు**

1. పొగరు (4)
2. నిలకడ, పాదు (3)
4. ...........చెడేవు అని సామెత (5)
7. ఈ చెట్టు పళ్ళగింజలు భలే రుచి (3)
9. పుట్టకొక్కు (5)
10. తటాకం (3)
12. తెలివిగలవాడు పైకొచ్చాడు (3)
13. రాత్రి (2)
14. ఒక దేశం తలక్రిందులైంది (2)
16. పైకొచ్చిన కష్టం, సమస్య (2)

సమాధానం





ఇంటిల్లిపాదిని అలరిస్తున్న
ఏకైక తెలుగు హాస్యమాస పత్రిక

హాస్యానందం




చందాదారులుగా చేరండి!
నవ్వే లక్షణం
మీ సొంతం చేసుకోండి!!


Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P



డా॥ కె.వి.రమణాచారి గారు
టి.టి.డి. ఈవో గా పని చేసిన
కాలంలో ఆయనకు ఎదురయిన
పరీక్షలు... విజయాలు...
అన్నీ అద్భుతాలే!
ఆ అద్భుతాల సమాహారం




ప్రతులకు సంప్రదించండి-
సాహితీ ప్రచురణలు, 33-22-2, చంద్ర బిల్డింగ్స్,
సి.ఆర్. రోడ్డు, చుట్టగుంట, విజయవాడ-520 004
ఫోన్: 0866 2436643

వెల: 150 రూపాయలు

Hasyanandam November-2025 RNI No. APTEL 08387/01/1/2003-TC




# అక్షజ్ఞ పబ్లికేషన్




ప్రచురణలు అభిరుచికి దర్పణాలు

రమణ గారి రచనలు


బాపు గారి బొమ్మలతో











AKSHAGNA PUBLICATIONS






ముళ్ళపూడి వెంకట రమణ గారి
పుస్తకాలు ఏడూ విడిగా
కొనుక్కుంటే..1475/- అవుద్ది!
ఓల్ మొత్తం ఒకేసారి కొంటే..
175/- కన్సెసను ఉండుద్ది !
అంటే 1300 /-
పోస్టల్ చార్జీలు తప్పవండోయ్



ఇంకొన్ని ప్రచురణలు...

ముళ్లపూడి శ్రీదేవి: రమణీయ శ్రీ భాగవతం.
బ్నిం: బాపుగారితో నేను, మిస్సస్ అండర్‌స్టాండింగ్, మరపురాని మాణిక్యాలు.
తనికెళ్ల భరణి: శివ చిలుకలు, భరణీయం. ఎమ్వీయల్: ముత్యాలముగ్గు, అధిక ప్రసంగం
చేంబోలు శ్రీరామ శాస్త్రి: సిరివెన్నెల తొలిగురువు, మనిషికి మరమ్మత్తు.

Scan the code for Akshagna Books

Akshagna Publications

Phone: 8712729057, 8341450673, Email: akshagna.kruti@gmail.com
మా చిరునామ :12-11-1364, Parasara Apartments, 2nd Floor, Bouddha Nagar, Warasiguda,
Secunderabad 500061